# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 158 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం - 29 - సెప్టెంబర్- 2024

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను.

Janam Reporter

ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రీబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మరిన్ని వివరములకు: www.janamreporter.com

9398156948


## పసిడి ధరలు నేడు మళ్లీ పుంజుకున్నాయి.

మరోవైపు ఇటీవల పసిడి ధర రికార్డు స్థాయిలో 77 వేలను దాటింది.

భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు




బంగారం , వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి మళ్లీ షాకింగ్ న్యూస్ వచ్చింది. ఎందుకంటే నిన్న స్వల్పంగా మిగతా..2లో

## అమరావతి రైతులకు ప్లాట్లు ఎలా?

ప్లాట్లు అభివృద్ధి చేసేందుకు రూ. 12 వేల కోట్లకు పైగా అవసరం

నీట మునగకుండా ఉండేలా ఎత్తు చేసేందుకు మరింత ఖర్చు

ఎకరాకు 1,450 గజాలు ఇస్తామని గతంలో టీడీపీ ప్రభుత్వం హామీ



అమరావతి: రాజధాని నిర్మాణం కోసం అమరావతి రైతుల నుంచి తీసుకున్న భూములకు తిరిగి వారికి ఇవ్వాల్సిన ప్లాట్ల అభివృద్ధిపై ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. ప్లాట్ల అభివృద్ధికి మిగతా..2లో

## తిరుమలలో సిట్ బృందం పర్యటన.. శ్రీవారిని దర్శించుకున్న సభ్యులు

వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు.

తిరుమల లడ్డూ తయారిలో ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరిగిందని ఆరోపిస్తూ ఆందోళన



## వెళ్లొద్దని మేం చెప్పామా?

తాను సీఎంగా ఉండగా డిక్లరేషన్ అడగలేదని జగన్ వాదించడం సరికాదు. నువ్వు ముఖ్యమంత్రి పదవిలో ఉన్నావు కాబట్టి అడగలేదు. బయట ఎక్కడి నుంచో నువ్వు తెచ్చిపెట్టిన అధికారి అక్కడ ఉన్నాడు కాబట్టి ఆ రోజు నిన్ను అడగలేదు. ఈ వ్యక్తి కొలంబియా ఎస్కోబార్ వంటివాడని గతంలోనే చెప్పాను. ఇప్పటివరకూ చేసిన పనులన్నీ అతడి మాదిరిగానే ఉన్నాయి. భవిష్యత్‌లో చేసేవి కూడా అలాగే ఉంటాయి.

- సాకులు వెతుక్కుని జగనే తిరుమల వెళ్లకపోతే మేమేం చేస్తాం: చంద్రబాబు
- అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెడతారా?
- డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేకే మానేశారు
- ఒకసారి ధిక్కరించామని మళ్లీ మళ్లీ చేస్తారా?
- నెయ్యిలో కల్తీ నిజమని ల్యాబ్ తేల్చింది దానిని మేం బయటపెట్టకుండా..
- దేవుడు మమ్మల్ని క్షమిస్తాడా: సీఎం

అమరావతి, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): తిరుమల వెళ్లవద్దని మాజీ సీఎం జగన్‌కు తామెవరం చెప్పలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆయనే సాకులు వెతుక్కుని వెళ్లకపోతే తామేం చేస్తామని ప్రశ్నించారు. తాను ఆగిపోయి ఆ నెపం మరొకరి మీద వేయాలని చూస్తే మౌనంగా వింటూ ఉండలేమని స్పష్టం చేశారు.

# డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలని

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ డిజిటల్ కార్డుల రూపకల్పనపై అధికారులకు పలు ఆదేశాలు,

ఇతర రాష్టాల కార్డుల రూపకల్పన, జారీలో ఉన్న మేలైన అంశాలను స్వీకరించాలని,

ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలో పైలెట్‌గా రెండు ప్రాంతాల్లో ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సమచార సేకరణ,



వివరాలు 2లో..

డిజిటల్ కార్డులపై ఈ నెల 25వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు రాజస్థాన్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్రల్లో పర్యటించిన అధికారులు చేసిన అధ్యయనంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కార్డుల రూపకల్పలో ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు, కార్డులతో కలిగే ప్రయోజనాలు,

హైదరాబాద్: కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలని, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలు కార్డు వెనుక ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు (ఎఫ్‌డీసీ) సంబంధించి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ లోపాలను అధికారులు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ డిజిటల్ కార్డుల రూపకల్పనపై అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.

## అమెరికాలో హరికేన్ విధ్వంసం.. 4 రాష్ట్రాల్లో 45 మంది మృతి



- వరద నీటితో పరిస్థితి భయానకంగా ఉందని బాధితులు వాపోతున్నారు.
- వర్జీనియా రాష్ట్రంలోనూ హెలెనా బీభత్సం సృష్టిస్తోంది.
- కుండపోత వర్షాలకు నాలుగు రాష్ట్రాల్లో వరదలు ముంచెత్తాయి.
- హెలికాప్టర్ సాయంతో మొత్తం 54 మందిని కాపాడారు.

అమెరికాలో హరికేన్ హెలెనా విధ్వంసం సృష్టిస్తోంది.. పెనుగాలులకు ఫ్లోరిడా రాష్ట్రం చిగురుటాకుల వణికింది. ఎటుచూసినా విరిగిపడిన చెట్లు, మిగతా..2లో

# తెలంగాణలో నడ్డా పర్యటన.. బీజేపీ నేతలకు దిశానిర్దేశం

- ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని నడ్డా సూచించారు.
- పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలకు అవకాశం లేదని నడ్డా హెచ్చరించారు.
- తెలంగాణలో 50 లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యం కావాలని అన్నారు.
- రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం అంశాలపై ఆరా




వివరాలు 2లో..

హైదరాబాద్: తెలంగాణలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఇవాళ(శనివారం) పర్యటించారు. హైదరాబాద్‌లోని హరిత టూరిజం ప్లాజాలో తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశంలో పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు, ఎమ్మెల్యేలకు నడ్డా దిశానిర్దేశం చేశారు. మిగతా..2లో

## ఏపీలో బయట పడ్డ కూటమి విభేదాలు..

మంత్రి సత్యకుమార్‌ను అడ్డుకున్న టీడీపీ శ్రేణులు.

వందరోజుల్లోనే ఇరుపార్టీల మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి.

రాష్ట్ర మంత్రిని టీడీపీ శ్రేణులు అడ్డుకుని నిరసన తెలిపిన ఘటన



అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఇరుపార్టీల మిగతా..2లో

## సీఎం చంద్రబాబు వ్యాఖ్యలపై సజ్జల కౌంటర్

చంద్రబాబు శ్రీవారి లడ్డూపై పెద్ద నింద వేశారు..



అమరావతి: ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు లడ్డూపై దుర్మార్గపు వ్యాఖ్యలు చంద్రబాబు చేశారని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. కొన్ని యూట్యూబ్ ఛానల్స్ ద్వారా లడ్డూ కల్తీ జరిగిందని బలంగా ప్రచారం జరిపించారని అన్నారు. ఆ రోజే వైవీ సుబ్బారెడ్డి కోర్టును కూడా ఆశ్రయించారన్నారు. చంద్రబాబు చేసిన అపచార వ్యాఖ్యలు మామూలుగా ప్రజల్లోంచి వెళ్లవన్నారు. ఆ పాపం చంద్రబాబుదే అనే నిజం ప్రజలకు తెలియాలన్నారు.అయోధ్య రామాలయం వారు కూడా ఇక్కడి విధానం నచ్చి ఇక్కడి నుంచి తీసుకోవడానికి

## సీఎం చంద్రబాబుతో లులు గ్రూప్ యాజమాన్యం భేటీ



అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో లులు గ్రూప్ ఇంటర్నేషనల్ చైర్మన్ యూసుఫ్ అలీ భేటీ అయ్యారు. ఉండవల్లిలోని తన నివాసంలో మధ్యాహ్నం దాదాపు రెండు గంటల పాటు ముఖ్యమంత్రితో లులు గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ సమావేశం అయ్యారు. ఆయనతో పాటు వచ్చిన బృందంతో రాష్ట్రంలో పెట్టుబడులపై చంద్రబాబు చర్చించారు. విశాఖలో మాల్, మల్టీప్లెక్స్, విజయవాడ, తిరుపతిలో హైపర్ మార్కెట్, మల్టీప్లెక్స్ నిర్మించే అంశంపై చర్చలు జరిపారు. అదే విధంగా రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలో పెట్టుబడులు పెట్టేందుకు లులు గ్రూప్ ఆసక్తి చూపింది. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో విశాఖలో పెట్టుబడులకు లులు గ్రూప్ నాడు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అయితే తరువాత వచ్చిన ప్రభుత్వ తీరు కారణంగా లులు గ్రూప్ రాష్ట్రం నుంచి వెనక్కి పోయింది. మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ ప్రఖ్యాత సంస్థ లులు గ్రూప్ ఆసక్తి చూపించింది.

### సీఎం చంద్రబాబు వ్యాఖ్యలపై సజ్జల కౌంటర్

ఆ సంస్థ చైర్మన్ తన బృందంతో వచ్చి ముఖ్యమంత్రిని కలిశారు. లులు గ్రూప్ చైర్మన్ తో సమావేశం సందర్భంగా పెట్టుబడులకు సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రి వారితో చర్చించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు తాము సహకారం, ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. లులు గ్రూప్ తిరిగి ఏపిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపడంపై ముఖ్యమంత్రి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. లులు గ్రూప్ వంటి సంస్థల రాకతో పారిశ్రామిక వేత్తల్లో రాష్ట్రంలో పెట్టుబడులపై ఆసక్తి, చర్చ జరుగుతుందని, ఇది రాష్ట్రానికి మేలు చేస్తుందని సిఎం అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి తాము తీసుకువస్తున్న నూతన పాలసీల గురించి చంద్రబాబు లులు గ్రూప్ చైర్మన్ కు వివరించారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపినందుకు ధన్యవాదాలు తెలిపారు. లులు గ్రూప్ ఛైర్మన్‌తో పాటు హాజరైన సంస్థ ప్రతినిధులను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా సత్కరించారు.

## ఇదేం దేశం.. ఇదేం హిందూయిజం?



- దర్శనానికి వెళ్తే డిక్లరేషన్ అడుగుతారా!?.. ఎలాంటి లౌకిక వాదమిది?
- నాలుగ్గోడల మధ్య బైబిల్ చదువుతా.. బయట హిందూ, ముస్లిం మతాలను గౌరవిస్తా
- మాజీ సీఎంనైన నన్నే మతమడిగితే సామాన్యులు, ఎస్సీ, ఎస్టీల పరిస్థితేంటి?
- నా మతం మానవత్వం అని రాసుకోండి.. లడ్డూపై బాబువన్నీ అబద్ధాలే!
- దానిని డైవర్ట్ చేయడానికే 'డిక్లరేషన్'.. తిరుమలలో కల్తీ నెయ్యి వాడలేదు: జగన్

## 'హైడ్రా'కు చట్టబద్ధత ఏంటి?

- నోడల్ ఏజెన్సీకి ఎందుకంత దూకుడు.. హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం
- ముందు రోజు నోటీసులు ఇచ్చి తెల్లారే కూల్చేస్తారా?
- కోర్టు పరిధిలో ఉన్న ఆస్తిని ఎలా నేలమట్టం చేస్తారు?
- హైడ్రా కమిషనర్ నేరుగా హాజరై వివరణ ఇవ్వాల్సిందే..



వివరాలు 2లో..

### కోర్టు పరిధిలో ఉన్నా కూల్చివేతతో..

హైదరాబాద్: "గతంలోనూ అడిగాం.. మరోసారి అడుగుతున్నాం. 'హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్, అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)'కి ఉన్న చట్టబద్ధత ఏమిటో చెప్పండి"అని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. నోడల్ ఏజెన్సీ ఎందుకు అంత దూకుడుగా వెళుతుందో అర్థంకావడం లేదని.. శనివారం నోటీసులు అందితే ఆదివారం ఉదయం కూల్చివేస్తారా అని అసహనం వ్యక్తం చేసింది. 'కనీసం సెలవు రోజు కూడా అవకాశం ఇవ్వరా? సోమవారం వరకైనా ఆగే పరిస్థితి లేకపోవడానికి కారణం ఏమిటో చెప్పండి'అని హైడ్రా కమిషనర్‌ను ఆదేశించింది. దీనిపై ఈ నెల 30న తమ ముందు హాజరై వివరణ ఇవ్వాలని తేల్చిచెప్పింది.

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట్ గ్రామపంచాయతీ నుంచి 2022 నవంబర్ 10న మహ్మద్ రఫీ భవన నిర్మాణ అనుమతి పొందారు. ఈ మేరకు సర్వే నంబర్ 165, 166లోని తన 270 గజాల స్థలంలో 24 నెలల్లో అంటే 2024 నవంబర్ 10 కంటే ముందు నిర్మాణం పూర్తి చేయాలి. ఈ మేరకు పూర్తి చేశారు. ఈ నిర్మాణాన్ని గణేశ్ అనే నిర్మాణ సంస్థ కొనుగోలు చేసింది. అయితే ఈ నిర్మాణం అక్రమమంటూ తహసీల్దార్, హైడ్రా దాన్ని కూల్చివేసేందుకు ప్రయత్నిస్తున్నారని మహ్మద్ రఫీ, గణేశ్ నిర్మాణ సంస్థ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ విచారణ సందర్భంగా తాము ఎలాంటి కూల్చివేత కార్యక్రమం చేపట్టడం లేదని, అధికారులెవరూ ఇంతవరకు మిగతా..2లో

# పసిడి ధరలు నేడు మళ్లీ పుంజుకున్నాయి.

## మొదటి పేజీ తరువాయి

తగ్గిన పసిడి ధరలు నేడు మళ్లీ పుంజుకున్నాయి. మరోవైపు ఇటీవల పసిడి ధర రికార్డు స్థాయిలో 77 వేలను దాటింది. ఇప్పుడు మళ్లీ 77 వేల దాటి పసిడి రేట్లు దూసుకెళ్తున్నాయి. గత ఏడాది ఇదే సమయంలో 62 వేల స్థాయిలో ఉన్న బంగారం ధరలు, ఈసారి 77 వేలకు చేరడం విశేషం. సంవత్సరంలోనే 15 వేల రూపాయలు పెరిగింది. అంతేకాదు ఈ పుత్తడి ధరలు త్వరలో మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే నేడు (సెప్టెంబర్ 28న) ఉదయం 6.27 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.450 పెరిగి రూ. 77,460కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ. 71,010కి చేరింది. ఇక ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 77,610కి చేరుకోగా, 22 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములకు రూ.71,160కి చేరుకుంది. ఇదే సమయంలో వెండి ధరలు కూడా కిలోకు 1200 రూపాయలు పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని కీలక నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇక్కడ చుద్దాం. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (10 గ్రాములకు) (24 క్యారెట్) (22 క్యారెట్) ఢిల్లీలో రూ. 77,160, రూ. 70,740 విజయవాడలో రూ. 77,010, రూ. 70,590 హైదరాబాద్‌లో రూ. 77,010, రూ. 70,590 ముంబైలో రూ. 77,010, రూ. 70,590 వడోదరలో రూ. 77,060, రూ. 70,640 బెంగళూరులో రూ. 77,010, రూ. 70,590 పూణేలో రూ. 77,010, రూ. 70,590 చెన్నైలో రూ. 77,010, రూ. 70,590 కేరళలో రూ. 77,010, రూ. 70,590 ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కిలోకు) హైదరాబాద్‌లో రూ. 100,900 విజయవాడలో రూ. 100,900 ఢిల్లీలో రూ. 94900 చెన్నైలో రూ. రూ. 100,900 కేరళలో రూ. 94900 ముంబైలో రూ. 95100 బెంగళూరులో రూ. 90200 భువనేశ్వర్‌లో రూ. 100,900 కోల్‌కతాలో రూ. 94900 అహ్మదాబాద్‌లో రూ. 94900 వడోదరలో రూ. 94900 గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

# అమరావతి రైతులకు ప్లాట్లు ఎలా?

## మొదటి పేజీ తరువాయి

రూ. వేల కోట్ల నిధులు అవసరం కావడం, ప్రస్తుత పరిస్థితుల్లో అంత మొత్తం ఖర్చు చేసే పరిస్థితి లేకపోవడంతో హామీ అమలుపై కూటమి ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. రాజధాని నిర్మాణం కోసం కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 29 వేల మంది రైతుల నుంచి 34 వేల ఎకరాలకు పైగా భూములు సేకరించారు. తీసుకున్న ఎకరాకు 1,450 గజాల చొప్పున ప్లాట్లను అన్ని వసతులతో అభివృద్ధి చేసి ఇస్తామని గత టీడీపీ ప్రభుత్వం రైతులకు ఒప్పంద పత్రాలు ఇచ్చి0ది. ప్రస్తుతం మరో 4 వేల ఎకరాలు సేకరించాలన్న ఆలోచనతో రైతుల నుంచి సీఆర్డీఏ భూములు తీసుకుంటోంది. ఇటీవల అమరావతి పరిధిలోని 29 వేల ఎకరాల్లో రూ. 34 కోట్లతో సీఆర్డీఏ కంప చెట్ల తొలగింపు పనులు చేపట్టింది. అయితే, ఈ పనులు పూర్తయ్యాక ప్లాట్లు అభివృద్ధి చేసి రైతులకు ఇవ్వాల్సి ఉంది. రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్ల అభివృద్ధికి దాదాపు రూ. 12 వేల కోట్ల వరకు ఖర్చవుతుందని గతంలోనే అధికారులు అంచనా వేశారు. ఇప్పుడు ఇంత మొత్తం నిధులు ఎలా సేకరించాలో.. పనులు ఎలా చేపట్టాలోనని సీఆర్డీఏ ఆందోళన చెందుతోంది. సీఆర్డీఏ అభివృద్ధి చేసే ప్లాట్లలో నివాస, కమర్షియల్ ప్లాట్లు ఉన్నాయి. మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత రోడ్లు అభివృద్ధి చేయాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ సరఫరా, ఎస్టీపీలు, తాగునీరు సదుపాయాలు వంటివి కల్పించాలి. ప్లాట్లు పొందే రైతులకు ఇచ్చిన హామీ మేరకు వీటిని కల్పించాకే రైతులకు అప్పగించాలి. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక అవసరం.

# తిరుమలలో సిట్ బృందం పర్యటన..

## మొదటి పేజీ తరువాయి

అమరావతి : తిరుమలలో శ్రీవారిని సిట్ బృందం చీఫ్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి శనివారం దర్శించుకున్నారు. విజయవాడ నుంచి బయలు దేరిన ఆయన తిరుపతికి వెళ్లి అక్కడి నుంచి తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ సమీపంలో తయారవుతున్న లడ్డూల తయారీని , వాడుతున్న సరుకులను చీఫ్ త్రిపాఠి పరిశీలించారు. ఆయన వెంట సభ్యులు సీతారామారావు, నారాయణ స్వామి తదితరులున్నారు. సాయంత్రం టీటీడీ ఈవోతో శ్యామలారావును కలిసి వివరాలు తెలుసుకోనున్నారు. తిరుమల లడ్డూ తయారిలో ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరిగిందని ఆరోపిస్తూ ఆందోళనను జరుగుతున్న కల్తీ వ్యవహారాన్ని తేల్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు దర్యాప్తు కోసం సిట్ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు.

# అమెరికాలో హరికేన్ విధ్వంసం.. 4 రాష్ట్రాల్లో 45 మంది మృతి

## మొదటి పేజీ తరువాయి

కుప్పకూలిన ఇళ్లు, వరద నీటితో పరిస్థితి భయానకంగా ఉందని బాధితులు వాపోతున్నారు. కుండపోత వర్షాలకు నాలుగు రాష్ట్రాల్లో వరదలు ముంచెత్తాయి. ఇళ్లు, ఆఫీసులు, ఆసుపత్రులు నీట మునిగాయి. విద్యుత్ సరఫరా లేక చాలా ప్రాంతాలు అంధకారంలో మునిగిపోయాయి. ఫ్లోరిడాతో పాటు జార్జియా, నార్త్, సౌత్ కరోలినా రాష్ట్రాల్లో హెలెనా ప్రభావం తీవ్రంగా ఉందని అధికారులు తెలిపారు. వర్జీనియా రాష్ట్రంలోనూ హెలెనా బీభత్సం సృష్టిస్తోంది. జార్జియాలోని ఓ ఆసుపత్రి నీట మునగడంతో పేషెంట్లు, సిబ్బంది బంగ్లా పైకెక్కి సాయం కోసం కేకలు పెట్టారు. బాధితులను కాపాడేందుకు రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు హెలికాప్టర్ సాయంతో మొత్తం 54 మందిని కాపాడారు. నాలుగు రాష్ట్రాల్లో హెలెనా సృష్టించిన విధ్వంసానికి ఇప్పటి వరకు 45 మంది చనిపోయారు. రెస్క్యూ పనుల్లో నిమగ్నమైన ఫైర్ డిపార్ట్ మెంట్ సిబ్బంది ముగ్గురు కూడా చనిపోయారు. టెనెస్సీ లో 7 వేల మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఫ్లోరిడాలో హరికేన్ తీరం దాటే సమయంలో పెనుగాలులు వీచాయి. గంటకు 225 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయడంతో తీర ప్రాంతంలోని ఇళ్లు నేలమట్టమయ్యాయి. నాలుగు రోజుల క్రితం ఇళ్లు ఉన్నచోట ప్రస్తుతం శిథిలాల కుప్పలు కనిపిస్తున్నాయి. తీవ్రత ఎక్కువగా ఉండడంతో అధికారులు హెలెనా హరికేన్ ను కేటగిరి 4 గా ప్రకటించారు. ఐదు రాష్ట్రాల్లో సుమారు 25 బిలియన్ డాలర్ల ఆస్తి నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. అట్లాంటాలో 1886 లో 24.36 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా.. హెలెనా ప్రభావంతో 48 గంటల్లో 28.24 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వివరించారు. నార్త్ కరోలినాలో వరదల్లో చిక్కుకున్న వంద మందిని రెస్క్యూ టీమ్ లు కాపాడాయి. వరదల్లో ఇంటి ముందు పార్క్ చేసిన వాహనాలతో పాటు ఇంట్లోని వస్తువులు కూడా కొట్టుకుపోయాయి. పలుచోట్ల గ్యాస్ సిలిండర్లు కొట్టుకుపోతుండడం చూశామని వరద బాధితులు చెప్పారు. తలహాస్సీలోని ఓ స్కూలులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో 175 మంది ఆశ్రయం పొందుతున్నారు. హరికేన్ కారణంగా స్కూళ్లు, ఆఫీసులు, యూనివర్సిటీలు మూతపడ్డాయి. కాగా, హరికేన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రాణనష్టం తగ్గించేందుకు రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయని అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్ చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడడంతో పాటు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు వివరించారు. హెలెనా హరికేన్ ను అంతరిక్ష కేంద్రం నుంచి చిత్రించిన వీడియోను నాసా ట్వీట్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# ఏపీలో బయట పడ్డ కూటమి విభేదాలు..

## మొదటి పేజీ తరువాయి

మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. అధికార భాగస్వామ్యంలో ఉన్న మంత్రులు ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారంటూ ఒకరినొకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. తాజాగా బీజేపీ కి చెందిన రాష్ట్ర మంత్రిని టీడీపీ శ్రేణులు అడ్డుకుని నిరసన తెలిపిన ఘటన శనివారం చోటు చేసుకుంది. గత ప్రభుత్వ హయాంలో అప్పటి వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరెడ్డికి సహకరించిన కమిషనర్‌ను ఇక్కడి నుంచి బదిలీ చేయాలని ఐదురోజులుగా టీడీపీ శ్రేణులు ధర్మవరంలో ఆందోళనను నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ శనివారం పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునరావును సమర్థుడు అయినందున అతడిని కొనసాగిస్తున్నామని వెల్లడించడంతో టీడీపీకి చెందిన పరిటాల శ్రీరాం అనుచరులు భగ్గుమన్నారు. మంత్రి ఎన్డీయే కార్యాలయానికి వెళ్లగా టీడీపీ శ్రేణులు అక్కడికి వెళ్లి నిరసనలు తెలిపారు. మంత్రి కారులో తిరిగి వెళ్లిపోతుండగా మున్సిపల్ కమిషనర్‌ను ధర్మవరం నుంచి బదిలీ చేయాలని నినాదాలు చేస్తూఅడ్డుకునేందుకు ప్రయత్నించారు. పోలీసులు జోక్యం చేసుకుని మంత్రి సత్యకుమార్‌ను అక్కడి నుంచి సురక్షితంగా పంపించి వేయడంతో పరిస్థితి సద్దు మణిగింది.

# తెలంగాణలో నడ్డా పర్యటన.. బీజేపీ నేతలకు దిశానిర్దేశం

## మొదటి పేజీ తరువాయి

ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని నడ్డా సూచించారు. పార్టీ లైన్ దాటకుండా ఎప్పటికప్పుడు.. అధిష్ఠానం నిర్ణయానికి అనుగుణంగా పనిచేయాలని నడ్డా హితవు పలికారు. పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలకు అవకాశం లేదని నడ్డా హెచ్చరించారు.

### తమ గోడు వెళ్లబోసుకునేందుకు తెలంగాణ భవన్‌కు హైడ్రా బాధితులు

వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నేతలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని జేపీ నడ్డా ఆదేశించారు. తెలంగాణలో సభ్యత్వ నమోదుపై అరా తీశారు. తెలంగాణలో 50 లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యం కావాలని అన్నారు. లక్ష్యానికి మించి సభ్యత్వ నమోదు చేయాలని నడ్డా ఆదేశించారు. నేతల మధ్య విభేదాలు లేకుండా సమన్వయంతో సభ్యత్వ నమోదు చేయాలని జేపీ నడ్డా సూచించారు. అత్యధిక సభ్యత్వ నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయని నడ్డా స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం అంశాలపై ఆరా తీశారు. ఈ సమావేశానికి రాష్ట్ర సభ్యత్వ ఇన్‌చార్జి అరవింద్ మీనన్, సంస్థగత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, బండి సంజయ్, లక్ష్మణ్, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, కాటిపల్లి వెంకట రమణారెడ్డి హాజరయ్యారు.

### నడ్డాపై ఎంపీ ఈటల రాజేందర్ అసహనం

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జేపీ నడ్డాపై ఎంపీ ఈటల రాజేందర్ అసహనం వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదులో టైం గడువు విధించడం సరికాదని ఈటల రాజేందర్ అన్నారు పార్టీ అధిష్ఠానం ఇచ్చిన టార్గెట్ పూర్తి చేస్తామని ఈటల రాజేందర్ తెలిపారు. గడువులోపే పూర్తి చేయాలని టార్గెట్ పెట్టడం సరికాదని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు.

# 'హైడ్రా'కు చట్టబద్ధత ఏంటి?

## మొదటి పేజీ తరువాయి

ఆ భవనాన్ని సందర్శించలేదని హైడ్రా కోర్టుకు వెల్లడించింది. దీంతో పిటిషనర్ల భవనం విషయంలో జోక్యం చేసుకోవద్దని అధికారులను ఆదేశిస్తూ కోర్టు విచారణను ముగించింది. మరోవైపు సదరు భవనానికి నిర్మాణ అనుమతి రద్దు చేస్తూ అధికారులు ఇచ్చిన నోటీసులను కూడా పిటిషనర్లు సవాల్ చేశారు. ఈ పిటిషన్‌లో విచారణ చేపట్టిన కోర్టు.. నోటీసులను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఆ విచారణ ఇంకా పెండింగ్‌లో ఉంది. అంతేగాకుండా ఆ నిర్మాణం అక్రమమంటూ, ప్రభుత్వ భూమిలో నిర్మించారంటూ అధికారులు ఇచ్చిన నోటీసులకు పిటిషనర్లు వివరణ కూడా ఇచ్చారు. ఈ వివరణపై సంతృప్తి చెందని తహసీల్దార్.. 48 గంటల్లో బిల్డింగ్ ఖాళీ చేయాలంటూ ఈ నెల 20న స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చారు. 22న కూల్చివేత చేపట్టారు. దీంతో పిటిషనర్లు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు.

ఒక్కరోజులోనే వచ్చి నేలమట్టం చేశారు..

ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ శుక్రవారం విచారణ చేపట్టా రు. పిటిషనర్ తరఫున న్యాయవాది జి.నరేందర్‌రెడ్డి వాదనలు వినిపించారు. "ఈ నెల 20న ఇచ్చిన స్పీకింగ్ ఆర్డర్ 21న సాయంత్రం పిటిషనర్‌కు అందింది. ఆదివారం ఉద యం 7.30 గంటలకే అధికారులు భవనం వద్దకు వచ్చారు. బుల్డోజర్లు, జేసీబీతోపాటు సిబ్బందిని మోహరించారు. భవనంలోని సామగ్రిని బయటికి విసిరేశారు. విద్యుత్ కట్ చేసి, నిర్మాణాన్ని నేలమట్టం చేశారు. కోర్టు ఆదేశాలు ఉన్నాయని చెప్పినా పట్టించుకోలేదు.."అని కోర్టుకు విన్నవించారు. దీనికి సంబంధించిన ఫొటోలను కూడా అందజేశారు. మరోవైపు హైడ్రా కమిషనర్ ఇచ్చిన రాతపూర్వక వివరాలను హైడ్రా తరఫు స్టాండింగ్ కౌన్సిల్ కటిక రవీందర్‌రెడ్డి కోర్టుకు సమర్పించారు. "తహసీల్దార్ నుంచి ఈ నెల 21న హైడ్రాకు లేఖ అందింది. జూలై 19న ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 99 ప్రకారం ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ మా బాధ్యత. నోడల్ ఏజెన్సీగా స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహిస్తున్నాం. అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట్ గ్రామం సర్వే నంబర్ 164లోని ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించడానికి తహసీల్దార్ విజ్ఞప్తి మేరకు చర్యలు చేపట్టాం. పోలీసులు, ఇతర



సిబ్బందితోపాటు యంత్రాలను పంపించాం"అని కోర్టుకు వివరించారు.

కోర్టు ఆదేశాలున్నా లెక్క లేదా?

ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి హైడ్రాపై ఘాటుగా స్పందించారు. "భవనం కూల్చివేత కార్యక్రమంలో భాగస్వాములైన అమీన్‌పూర్ తహసీల్దార్, హైడ్రా కమిషనర్, అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారి, పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ, పటాన్ చెరు డీఎస్పీ, టీఎస్‌ఎస్పీడీసీ ఏఈ(ఆపరేషన్స్) చర్యలు చట్టవిరుద్ధం. రిట్ పిటిషన్ 24724/2024లో సెప్టెంబర్ 5న ఈ కోర్టు ఇచ్చిన ఆదేశాలను ధిక్కరించారు. దీనికి సమాధానం చెప్పాల్సిందే. హైడ్రా కమిషనర్‌తోపాటు అమీన్‌పూర్ తహసీల్దార్ హాజరై వివరణ ఇవ్వాలి. ఈ నెల 30న ఉదయం 10.30 గంటలకు నేరుగా హాజరుకాలేని పక్షంలో వర్చువల్‌గా పాల్గొని సమాధానమివ్వా లి. ఈలోగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సి ల్ తరఫు న్యాయవాది కమిషనర్ నుంచి వివరాలు తెలుసుకుని చెప్పాలి"అని ఆదేశించారు. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

# వెళ్లొద్దని మేం చెప్పామా?

## మొదటి పేజీ తరువాయి

శుక్రవారం రాత్రి రాష్ట్ర సచివాలయంలో చంద్రబాబు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తిరుమల పర్యటనకు సంబంధించి జగన్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. 'స్వామిపై భక్తి ఉన్నవారు ఎవరైనా తిరుమలకు వెళ్లవచ్చు. వేరే మతాల వారు వెళ్లాలనుకుంటే అక్కడి ఆచార సంప్రదాయాలు పాటిస్తూ నిశ్చింతగా వెళ్లిరావచ్చు. జగన్‌ను తిరుమల పోవద్దని ఎవరూ చెప్పలేదు. ర్యాలీలు, ప్రదర్శనలు మాత్రం వద్దని చెప్పారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయాలతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. ఇటువంటి సమయంలో వేల మందితో ర్యాలీలు చేస్తామని అక్కడ స్థానికంగా ఉన్న నాయకులు ప్రకటనలు ఇచ్చారు. అటువంటివి జరగకుండా స్థానికంగా పోలీసు యాక్టు 30 విధించి ర్యాలీలు, ప్రదర్శనలు చేయవద్దని ఆదేశాలిచ్చారు. జగన్‌కు వ్యక్తిగతంగా ఏ నోటీసూ ఇవ్వలేదు. తిరుపతిలో ఉన్న ఆయన పార్టీ నేతలకు మాత్రమే ర్యాలీలు చేయవద్దని నోటీసులిచ్చారు. ఆయనకు ఇచ్చి ఉంటే చూపించమనండి. అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం సరికాదు. తిరుమల హిందువులకు పెద్ద పుణ్యక్షేత్రం. జీవితంలో ఒక్కసారైనా స్వామిని సందర్శించి మొక్కులు తీర్చుకోవాలన్నది అనేక మంది కోరిక. ఆ ఆలయంలో కొన్ని ఆచార సంప్రదాయాలు ఉన్నప్పుడు దానిని పాటించడం సందర్శించేవారు పాటించాల్సిన కనీస ధర్మం. తిరుమల పవిత్రతను అందరూ కాపాడాలి. ఆగమ పద్ధతులు, ఆలయ సంప్రదాయాలు పాటించకపోతే భక్తులు బాధపడతారు. ఇంతకు ముందు కూడా డిక్లరేషన్ ఇవ్వకుండా వెళ్లాను కాబట్టి మళ్లీ వెళ్తాననడం ఏం పద్ధతి? ఒకసారి ధిక్కరించారు కాబట్టి మళ్లీ మళ్లీ ధిక్కరిస్తారా? చట్టాలను మనమే గౌరవించకపోతే ఇక ప్రజలు ఎందుకు గౌరవించాలి? ఏ సంప్రదాయాలూ పాటించేది లేదని రౌడీయిజం చేస్తారా? జమ్మూకశ్మీరు ముఖ్యమంత్రి కూడా ఈ ఆలయంలో డిక్లరేషన్ ఇచ్చి స్వామివారి సందర్శనకు వెళ్లారు. మరి వీళ్లకు ఏమిటి ఇబ్బంది' అని చంద్రబాబు విరుచుకుపడ్డారు.

### మతాన్ని గౌరవించినట్లే సంప్రదాయాలు గౌరవించండి..

తాను బయటకు వెళ్తే హిందూ మతాన్ని గౌరవిస్తానని జగన్ చెప్పడం సంతోషమని, కాని అదే సమయంలో మతాన్ని గౌరవించినట్లే ఆలయ ఆచార వ్యవహారాలను కూడా ఆయన గౌరవించాలని చంద్రబాబు సూచించారు. 'తాను ఇంట్లో బైబిల్ చదువుతానని జగన్ అంగీకరించారు. తానే చెప్పారు. దానిని దాచుకోవడం ఎందుకు? బహిరంగంగానే చదువుకోండి. అదేమీ తప్పు కాదు. నేను హిందువును. పూజలు చేస్తాను. చర్చికి లేదా మసీదుకు వెళ్లినప్పుడు అక్కడ ఏ సంప్రదాయం, ఆచారం ఉంటే దానిని పాటిస్తాను. మీరూ అలాగే ఉండండి. ఒక అబద్ధాన్ని పదేపదే చెబుతారు. దానిని తమ పత్రికలో, టీవీలో, బ్లూ మీడియాలో పదేపదే ప్రచారం చేస్తారు. తిరుమలకు వచ్చే నెయ్యిలో కల్తీ జరగలేదని ఈవో చెప్పారని ఒక అబద్ధాన్ని ఇదే మాదిరిగా ప్రచారం చేస్తున్నారు. కల్తీ జరిగిందని ఈవో బహిరంగంగా చెప్పినా ఆ ప్రచారం మానలేదు. కల్తీ నెయ్యి అసలు వాడనే లేదని మరో ప్రచారం చేశారు. ఏఆర్ ఫుడ్స్ అనే కంపెనీ నుంచి 8 ట్యాంకర్ల నెయ్యి వచ్చింది. అందులో నాలుగు ట్యాంకర్లు వాడారు. అనుమానం వచ్చి మరో నాలుగు ట్యాంకర్ల నెయ్యి వాడకుండా నిలిపివేసి వాటి నుంచి శాంపిల్స్ తీసి గుజరాత్‌లో ఎన్‌డీడీబీ ల్యాబ్‌కు పంపారు. కల్తీ జరిగిందని అందులో వచ్చింది. మేం దానిని బయటపెట్టకపోతే.. అది మరో రకంగా బయటకు వస్తే మేం తప్పు చేసినట్లు కాదా! దేవుడు మమ్మల్ని క్షమిస్తాడా? తెలిసో తెలియక జరిగిన తప్పుల నుంచి కాపాడాలని ఆగస్టులో తిరుమల ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇటీవల మళ్లీ సంప్రోక్షణ చేశారు. ఇవన్నీ ఈవో చేయించారు. కల్తీ జరగకపోతే ఇవన్నీ ఎందుకు చేయిస్తారు? తప్పు నేను చేశానని ఎదురుదాడి చేస్తున్నారు. నెయ్యి కొనుగోలుకు ఉన్న టెండర్ నిబంధనలు ఎవరు మార్చారు? రేటు తక్కువకు వస్తోందని ఎడాపెడా కొనుగోలు చేసింది ఎవరు? అన్నప్రసాద ం నాణ్యత బాగోలేదని భక్తులు ఎంతోకాలంగా ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోకుండా ఉన్నది ఎవరు? ఒక్క తిరుమలలోనే కాదు... అన్ని ఆలయాల్లో ఇలాగే చేశారు. అన్నీ ప్రక్షాళన చేస్తున్నాం. ఇప్పుడు ఇన్ని నీతి కబుర్లు చెబుతున్నారు.. రామతీర్థంలో రాముడి తల నరికింది ఎవరో తేల్చారా? అంతర్వేది ఆలయ రథం తగలబెట్టిన వాళ్లు, కనకదుర్గ ఆలయంలో వెండి సింహాలు ఎత్తుకెళ్లిన వాళ్లపై చర్యలు తీసుకున్నారా? ఇటీవల అనంతపురం జిల్లాలో ర?థాన్ని తగులబెడితే మేం వెంటనే నిందితులను పట్టుకున్నాం. వైసీపీకి చెందిన ఈశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి ఆ పని చేశాడు. మేం ఇవన్నీ మాట్లాడకుండా మౌనంగా ఉండాలా' అని ఆయన ప్రశ్నించారు.

# ఇదేం దేశం.. ఇదేం హిందూయిజం?

## మొదటి పేజీ తరువాయి

అమరావతి/తిరుపతి, : 'మనం ఎలాంటి దేశంలో నివసిస్తున్నాం? ఆలయంలో ప్రవేశించే వ్యక్తి తన మతమేంటో చెప్పాలా? ఇదేం దేశం.. ఇదేం హిందూయిజం' అని మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రశ్నించారు. లడ్డూ ప్రసాదంపై వివాదం నేపథ్యంలో ఆకస్మికంగా తిరుమల యాత్ర తలపెట్టిన ఆయన.. అంతే ఆకస్మికంగా రద్దుచేసుకున్నారు. ఆ తర్వాత తాడేపల్లి ప్యాలెసలో ఎంపిక చేసిన మీడియాతో మాట్లాడారు. శ్రీవారి దర్శనానికి వెళ్లాలంటే డిక్లరేషన్ ఇవ్వాలని తనను డిమాండ్ చేయడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. 'ఎలాంటి లౌకికవాదంలో, ఎలాంటి లౌకికదేశంలో మనం నివసిస్తున్నాం. ఇదెక్కడి హిందూత్వం.. ఇదేం హిందూయిజం' అని ప్రశ్నించారు. నాలుగ్గోడల మధ్య తాను బైబిల్ చదువుతానని స్పష్టం చేశారు. బయట హిందూ, ముస్లిం మతాలను గౌరవిస్తానని.. పార్శీ, సిక్కు మతాలనూ గౌరవిస్తానని చెప్పారు. తిరుమల వేంకటేశ్వరుడిని దర్శించుకుంటాననంటే తన మతమేమిటని అడుగుతారా అని మండిపడ్డారు. తన మతం మానవత్వమని.. డిక్లరేషన్‌లో రాసుకోవాలంటూ టీటీడీకి సూచించారు. దేవాలయానికి వెళ్తే మతమేమిటని అడుగుతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడికి వెళ్తే మతమేంటో చెప్పాలనడమే హిందూత్వమా అని ప్రశ్నించారు. తాను ఎప్పటినుంచో వెంకన్న దర్శనానికి వెళ్తున్నానని.. ఏనాడూ కోరని డిక్లరేషన్ ఇప్పుడే ఎందుకు అడుగుతున్నారని అడిగారు. హిందూత్వకు టార్చ్ బేరర్లమని చెప్పుకొనే బీజేపీ.. దేవాలయాలకు వెళ్తే.. మతాన్ని అడుగుతుంటే సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. లడ్డూలో కల్తీ నెయ్యి వాడకపోయినా.. వాడినట్లుగా



అబద్ధాలు చెబుతుంటే చంద్రబాబును ఆ పార్టీ ఎందుకు నిలదీయడం లేదన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన తనలాంటివాడినే డిక్లరేషన్ అడుగుతుంటే.. సామాన్యులు, ఎస్సీ, ఎస్టీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హోదాలో ఐదేళ్లపాటు వెంకన్నకు వస్త్రాలు సమర్పించానన్నారు. దేవాలయానికి వెళ్తే మత ప్రస్తావనతో అడ్డుకోవడం దేశంలో ఎక్కడా ఉండదని చెప్పారు. తన తిరుమల పర్యటనకు అనుమతి లేదంటూ వైసీపీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నేతలకు పోలీసులు నోటీసులివ్వడం ఏమిటని మండిపడ్డారు. తిరుమల లడ్డూపై చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలేనని తేలిపోవడంతో.. దానిని డైవర్ట్ చేయడానికే డిక్లరేషన్ అంశాన్ని తీసుకొచ్చారని చెప్పారు. జంతువుల కొవ్వుతో తిరుమల లడ్డూ తయారు చేశారంటూ ఆయన చెబు తున్నవి అబద్ధాలేనని తాను నిరూపి స్తానన్నారు. టీడీపీ హయాంతోపాటు తన హయాంలోనూ నెయ్యి కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకాలూ జరుగలేదని చెప్పారు. ప్రసాదం తయారీ కోసం కొనుగోలు చేసే నెయ్యి నాణ్యతను పరిశీలించేందుకు మూడంచెల పరీక్షలు ఉంటాయన్నారు. కల్తీ ఉంటే.. వెంటనే లారీని వెనక్కు పంపేస్తారని తెలిపారు. జూలైలో వచ్చిన 4 లారీలను వెనక్కి పంపారన్నారు. తిరస్కరించిన నెయ్యిని వాడనప్పుడు.. ప్రసాదంలో జంతువుల కొవ్వు ఎలా కలుస్తుందని ప్రశ్నించారు. నిర్ణీత స్థాయిలో నెయ్యి నాణ్యత లేకపోవడానికి కారణాలను లేబొరేటరీ వెల్లడించిందని అన్నారు.

# డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలని

## మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ఉన్న రేషన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఐటీ, వ్యవసాయ, ఇతర సంక్షేమ పథకాల్లోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ చేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల కార్డుల రూపకల్పన, జారీలో ఉన్న మేలైన అంశాలను స్వీకరించాలని, లోపాలను పరిహరించాలన్నారు. బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డుల వంటి అనవసర సమాచారం సేకరించాల్సిన పని లేదన్నారు. ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలో పైలెట్‌గా రెండు ప్రాంతాల్లో%ఆ%ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సమచార సేకరణ, వాటిల్లో ఏం ఏం పొందుపర్చాలి, అప్‌డేట్‌కు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో ఆదివారం సాయంత్రంలోగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహలతో కూడిన మంత్రివర్గ ఉప సంఘానికి అందజేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రివర్గ ఉప సంఘం సూచనల మేరకు అందులో జత చేయాల్సిన, తొలగించాల్సిన అంశాలను సమగ్ర జాబితా రూపొందించాలని సూచించారు. అనంతరం రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో రెండు ప్రాంతాలు ఒక గ్రామీణ, ఒక పట్టణ ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలని సీఎం సూచించారు. (పూర్తిగా గ్రామీణ ప్రాంతాలున్న నియోజకవర్గాల్లో రెండు గ్రామాలు, పూర్తిగా పట్టణ/నగర ప్రాంతాలు ఉన్న నియోజకవర్గాల్లో రెండు వార్డులు/ డివిజన్లను ఎంపిక చేస్తారు.) కుటుంబాల నిర్ధరణ, ఫ్యామిలీ డిజిటల్ కార్డుల వివరాలకు సంబంధించి అందుబాటులో ఉన్న డాటా ఆధారంగా అక్టోబరు మూడో తేదీ నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి (డోర్ టూ డోర్) పరిశీలన చేయించాలని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టును పకడ్బందీగా చేపట్టాలని, ఇందుకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి అధికారిని, పట్టణ/నగర ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించాలని, ప్రతి ఉమ్మడి జిల్లాకు ఇటీవల వరదల సమయంలో వేసిన సీనియర్ అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని రేవంత్ ఆదేశించారు. క్షేత్ర స్థాయి పరిశీలన సమగ్రంగా కచ్చితత్వంతో చేపట్టాలని, ఎటువంటి లోపాలకు తావులేకుండా చూడాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు . సమీక్షలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శులు అజిత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు వ్యాఖ్యలపై సజ్జల కౌంటర్

ముందుకు వచ్చారన్నారు. కల్తీ లేకుండా ప్రసాదాలు, భోజనాలు అందించిన చరిత్ర టీటీడీదని.. ఇప్పుడు ఆ నమ్మకాన్ని చంద్రబాబు పోగొట్టే ప్రయత్నం చేశాడన్నారు. షోకాజ్ నోటీస్‌లో జంతువుల కొవ్వుకు సంబంధించిన అంశం లేదన్నారు. నేషనల్ ల్యాబ్‌లు ఎవరూ కూడా ముందుకు రావడం లేదన్నారు. జంతువుల కొవ్వు ఉన్నట్లు ఏ రిపోర్టులోనూ చూపించడం లేదన్నారు. నాణ్యతా లోపం ఉన్న ఏ ఒక్క నెయ్యి ట్యాంకర్ కూడా మేము లోనికి రానివ్వలేదని ఆయన వెల్లడించారు. స్వయంగా చంద్రబాబు కొడుకు లోకేష్ కుమార్ ట్యాంకర్ లోనికి వెళ్లలేదు అంటున్నారని చెప్పారు. కానీ చంద్రబాబు మాత్రం పదే పదే ట్యాంకర్ లోనికి వెళ్లిందని అనడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. వారి ప్రభుత్వంలో మాదిరిగానే మా ప్రభుత్వంలో కూడా కొన్ని ట్యాంకర్లు వెనక్కి వెళ్ళిన సందర్భాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రే జంతువుల కొవ్వు ఉందని ప్రస్తావించినా కూడా నోటీస్‌లో ఎందుకు చేర్చలేదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ఘోరమైన అబద్ధం ఆడారని ఆయన విమర్శించారు. యానిమల్ ఫ్యాట్ అని చెప్పినా రిపోర్ట్‌లో ఎందుకు లేదని ప్రజలందరు అడగాలన్నారు. బుడమేరు వరదలపై చర్చను డైవర్ట్ చేసి లడ్డు వివాదం వైపు మళ్లించారన్నారు. తిరుమలకు వెళ్ళడానికి పర్మిషన్ అవసరమా అంటూ ప్రశ్నించారు. డిక్లరేషన్‌పై టీటీడీ వారు మాట్లాడాలి కానీ.. ప్రభుత్వం ఎందుకు మాట్లాడుతుందన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చంద్రబాబు వ్యాఖ్యలు చేస్తే బీజేపీ స్పందించడం లేదన్నారు. బీజేపీ చంద్రబాబును ప్రశ్నించాల్సింది పోయి.. మాపై మాట్లాడుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పట్టుదలకు పోకుండా టీటీడీకి వెళ్లకుండా ఆగిపోయారన్నారు. జగన్ వెళ్తే అక్కడ అనవసర సీన్ క్రియేట్ చేయాలని చూస్తున్నారన్నారు. దాని వల్ల అక్కడ ఉన్న భక్తులకు ఇబ్బంది జరుగకుండా జగన్ వెళ్ళక పోవడం అభినందించాల్సిన విషయమన్నారు. నాలుగు గోడల మధ్య అంటే వ్యక్తిగతం అని అర్థమన్నారు. అది కూడా అర్థం చేసుకోకుండా దానిపై కూడా టీడీపీ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. డిక్లరేషన్ అనేది మొదటి సారి వెళ్ళినప్పుడు చేస్తారన్నారు. ఇన్ని సార్లు వెళ్ళిన తరువాత డిక్లరేషన్ ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. కలాం వెళ్ళినప్పుడు డిక్లరేషన్ చేసి ఉంటాడని.. కానీ సోనియా గాంధీ వెళ్ళినప్పుడు కూడా డిక్లరేషన్ చేయలేదన్నారు. డిక్లరేషన్‌పై కావాలనే రాజకీయం చేసి ప్రజల్ని డైవర్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. కేవలం జగన్ మోహన్ రెడ్డిని దెబ్బ తీసేందుకు భక్తుల మనోభావాలపై చంద్రబాబు వ్యాఖ్యలు చేశారన్నారు. సిట్ పేరుతో చంద్రబాబు ఎవరిని ఆఫీసర్లుగా పెట్టారో అందరికీ తెలుసన్నారు. సుప్రీం కోర్టు సిట్ విచారణకు ఆదేశిస్తే తన తప్పు బయట పడుతుందని ముందే చేయిస్తున్నాడని

## లోక్ అదాలత్ కమిటీ సభ్యులుగా ఇద్దరు న్యాయవాదుల ఎంపిక



ఆత్మకూరు వనపర్తి జిల్లా సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) :ఆత్మకూరు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్ట్ లోక్ అదాలత్ కమిటీ సభ్యులుగా మరో ఇద్దరు ఎంపికైనట్లు లోక్ అదాలత్ సభ్యులు పేర్కొన్నారు. ఎంపికైన వారిలో దివాన్జి అశోక్ కుమార్ , వై విజయభాస్కర్ రెడ్డి ఉన్నారు, వీరి ఎంపిక వారసత్వంగా న్యాయ వాద వృత్తిలో ఉన్నందున ఎంపిక కావడం జరిగింది. దివాన్జీ అశోక్ రావు తండ్రి కీర్తిశేషులు గోపాలరావు మొదటి న్యాయవాద విద్య ను ఈ ప్రాంతంలో అభ్యసించి, ఈ కోర్టు నందు న్యాయవాదిగా కొనసాగారు. అందుకు వారసత్వంగా అతని కుమారుడు అశోక్ కుమార్ ను లోక అదాలత్ సభ్యుడిగా ఎన్నుకున్నారు. అదేవిధంగా వై విజయ భాస్కర్ రెడ్డి సీనియర్ న్యాయవాది తిప్పారెడ్డి గత కొంతకాలం నుండి న్యాయవాద వృత్తిలో ఉన్నారు. అందుకు గానూ వారసత్వంగా విజయభాస్కర్ రెడ్డికి లోక్ అదాలతో సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది .ఈ సందర్భంగా తోటి న్యాయవాదులు, పట్టణ ప్రజలు ఇద్దరు న్యాయవాదులను అభినందించారు.

## పిడిఎస్ యు పోరాట బాటలో 50 వసంతాలు పూర్తి

**-హైదరాబాదులో ఈనెల 30న స్వర్ణోత్సవ సభ**

**-విద్యార్థులతో కలిసి గోడపత్రికను విడుదల చేసిన పిడిఎఫ్ జిల్లా నాయకులు సంజయ్**



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : పీపుల్స్ డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్ ఏర్పడి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ నెల 30న హైదరాబాదులో స్వర్ణోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు వనపర్తి జిల్లా పిడిఎస్ యు నాయకులు సంజయ్ తెలిపారు. శనివారం ఆయన వనపర్తి జిల్లా అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి స్వర్ణోత్సవ సభకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ పిడిఎస్యూగా పురుడుపోసుకున్న విద్యార్థి సంఘం నేటికీ 50 వసంతాలు పూర్తి చేసుకున్నదని అన్నారు. పోరుబాటలో ఈ విద్యార్థి సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. విద్యార్థుల పోరు పతాక సమాజ చైతన్య దీపిక సమశీల పోరాటాల వేదిక పిడిఎస్ యు అని ఆయన అన్నారు సమస్యలతో రణం చేసి తెలుగునాట త్యాగమయపు విప్లవబాటను విద్యార్థులకు చూపి దిక్సూచిగా మారిందని ఆయన అన్నారు. సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే స్వర్ణోత్సవ సభను అక్టోబర్ 1న జరిగే రాష్ట్రాల విద్యార్థి నాయకులతో ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ పాటు చేయబోతున్నామన్నారు. ఈ సభలను జయప్రదం చేసేందుకు విద్యార్థులు పెద్ద ఎత్తున హైదరాబాద్ తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## పల్లగిరి లో ప్రాయశ్చిత్త హెూమం




ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : నందిగామ పల్లగిరి కొండపై కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో పుణ్య ప్రాయశ్చిత్త హెూమాన్ని శనివారం ఆలయ వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.ప్రాయశ్చిత్త హెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, కూటమి నేతలు.సర్వ దోషాల నివారణకు, లడ్డూ ప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని పునరుద్ధరింపజేసేందుకు ప్రాయశ్చిత శాంతి హెూమం,ఆలయ ఉభయదారులు, పరిసర గ్రామస్తులు, స్వామి భక్తులు ఈ హెూమంలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. సృజన




ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : గొల్లపూడి మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎంలను భద్రపరిచిన గోదామును శనివారం జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సాధారణ తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈవీయంలను భద్రపరిచిన జిల్లా ఎలక్షన్ గోడౌన్ కు వేసిన సీల్డ్ లను, ఈవీఎంల రక్షణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వివి ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి పంపించవలసి ఉంటుందన్నారు. ఈవీఎం గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ నిర్వహించారు. తనిఖీలో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ ఎం. దుర్గాప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది ఉన్నారు.

## సామాన్యులకు బిగ్ షాక్.. భారీగా పెరిగిన ధరలు



రేపల్లె సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) :దసరా పర్వదినం రాకమునుపే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటే సామాన్య మానవులు పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఉల్లిపాయలు కోయకుండానే గృహిణుల కళ్ళల్లో నుంచి నీళ్లు వచ్చే పరిస్థితి పడింది వందకు ఐదు కిలోలు ఇచ్చిన ఉల్లిపాయల ధరలు నేడు వందకు 1.5 కేజీలు ఉల్లిపాయలు వస్తేనే గగనంగా తయారైంది అదికాక నాణ్యమైన ఉల్లిపాయలు మార్కెట్లోకి రావడమే లేదు వచ్చిన ఉల్లిపాయలు కాటుక పెట్టి నల్లగా తయారై వస్తున్నాయి వాటినే బంగారం లాగా ప్రజలు కొనుగోలు చేస్తున్నారు దీనికి తోడు దసరా దీపావళి పర్వదినాలు దగ్గరలో ఉండడంతో నిత్యవసర వస్తువుల ధరలు ఒకేసారి అమాంతంగా పెరిగిపోయాయి టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టబోయే ముందు తాము అధికారంలోకి వస్తే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తామని ప్రజలకు హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత వాటి ఊసే ఎత్తటం మానేశారు. ప్రజలు ధరలు పెరుగుతున్నాయి మహాప్రభువు ధరలు తగ్గించండి అని ప్రభుత్వాన్ని కోరుకుంటే ధరలు అన్నాక పెరుగుతాయి అని అధికారులు ప్రజాప్రతినిధులు తెలియజేయడం సూచన అయిందా మారింది. సామాన్యులకు మరోసారి బిగ్ షాక్ తగిలింది. దసరా పండుగకు ముందు నిత్యావసరాల ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. నూనె ధరలు లీటర్‌పై రూ.20-45 వరకు, వెల్లుల్లి కిలో రూ.300 నుంచి రూ.400, అల్లం కిలో రూ.100 నుంచి రూ.150, ఎండుమిర్చి రూ.200 నుంచి రూ.260, పెసరపప్పు రూ.150, మినపప్పు రూ.135, కందిపప్పు రూ150 నుంచి 200 కు పెరిగాయి. ఉల్లి ధరలూ కేజీ రూ.70కి తగ్గడం లేదు. నిత్యావసరాల ధరలు భారీగా పెరడంతో సామాన్యులు విలవిల్లాడుతున్నారు. ఈ ధరల పెరుగుదలను చూసి సామాన్య మానవుడు కోలుకోలేని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఇదిలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల చేత మద్యం తాగించేందుకు సిద్ధపడుతున్నారు మద్యాన్ని తక్కువ ధరకు




ఇస్తాం నాన్యమైన మద్యం సరఫరా చేస్తామంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. కుటుంబాల అభివృద్ధి చెందాలంటే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాల్సింది పోయి మద్యం ధరలు తగ్గిస్తామని ప్రభుత్వం ప్రకటించడం ఇది దేనికి నిదర్శనము అని ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు మహిళలైతే ప్రభుత్వానికి ఇది సరైన విధానం కాదని హెచ్చరికలు దారి చేస్తున్న రు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని ప్రజలు కోరుకుంటున్నారు

# రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడిని ఆట వస్తువుగా వాడుకోవటం తగదు

**-కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండల వెంకటేశ్వరుడు**

**-లడ్డులో కల్తీ జరిగిందని చేసిన ఆరోపణలు నిరూపించాలి**

**-చంద్రబాబు వ్యాఖ్యలు పట్ల భక్తుల మనసుల్లో తీరని ఆవేదన**

**-సీఎం వ్యాఖ్యలకు నిరసనగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు**

**-ఏపీ మాజీ స్పీకర్ జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు తమ్మినేని సీతారాం**





ఆముదాలవలస,సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : తన రాజకీయ మనుగడ కోసం ఎటువంటి చర్యలు కైనా వెనుకాడిని నైజం చంద్రబాబు రాజకీయం చరిత్రలోనే ఉందని ,ఏపీ మాజీ స్పీకర్ పార్లమెంటరీ పరిశీలకులు తమ్మినేని సీతారాం అన్నారు. కలియుగ దైవం గా కోట్లాదిమంది భక్తుల నీరాజనాలు అందుకుంటున్న తిరుమలేశుని లడ్డు కల్తీ జరిగిందంటూ సరికొత్త నాటకానికి తెరలేపిన సీఎం చంద్రబాబు తను చేసిన ఆరోపణను ప్రజా సమక్షంలోని విరూపించాలని తమ్మినేని సవాల్ విసిరారు. శనివారం పార్టీ పిలుపుమేరకు నిర్వహించిన నిరసన కార్యక్రమం తమ్మినేని ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పార్టీ క్యాడర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.చంద్రబాబు ఆడిన అబద్ధాలకు, తిరుమల పై చేసిన పాపాలకు ప్రక్షాళన చేసేందుకే ప్రత్యేక పూజలను రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు.కల్తీ నెయ్యి వాడలేదని దేవస్థానం ఈవో చెప్తుంటే, కల్తీ జరిగిందని రాజకీయ కోణంలో చంద్రబాబు ఆరోపణలు చేశారన్నారు. వందరోజుల కూటమి ప్రభుత్వ అసమర్థ పాలనను, ప్రజానీకం చీ కొడుతుంటే, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి నీచమైన ఆరోపణలకు చంద్రబాబు ఒడిగట్టారన్నారు. మాజీ సీఎం హెూదాలో వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరుమలకు వచ్చేందుకు ప్రయత్నం చేస్తే, అనుమతి లేదంటూ నోటీసులివ్వడం సబబు కాదన్నారు.అధికారం శాశ్వతం కాదన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నేత హెూదాలో తిరుమలకు వచ్చినప్పుడు పాలకపక్ష హెూదాలో నాటి ఇద్దరు సీఎంలు ఎటువంటి అభ్యంతరం చెప్పలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి తిరుమల కి రావాలంటే ఆయన హిందువు అని చెప్పి డిక్లరేషన్ కావాలని నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని తమ్మినేని ప్రశ్నించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉండేటప్పుడు ఎన్నిసార్లు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించారని ఆయన అన్నారు జగన్ పాదయాత్రకు ముందు తన సుదీర్ఘ పాదయాత్ర తరువాత కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శించుకోలేదా అని ప్రశ్నించారు ఇప్పుడు చంద్రబాబు నాయుడు డిక్లరేషన్ అడగడం కరెక్టేనా అని ప్రశ్నించారు పాలిటిక్స్ డైవర్షన్ కోసమే పవిత్రమైన తిరుమల లడ్డు కల్తీ నాటకాన్ని చంద్రబాబు తెరపైకి తెచ్చారన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు నాయుడు కోట్లాదిమంది స్వామి వారి భక్తులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్,ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జి చింతాడ రవికుమార్, సీనియర్ నాయకులు కోట గోవిందరావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, మాజీ డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు,వైస్ ఫ్లోర్ లీడర్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామలరావు, తాండ్ర ధనుంజయ్ రావు, ఎన్ని చంద్రయ్య, కుసుమంచి శ్యాం ప్రసాద్, పొన్నాడ చిన్నారావు, కుప్పిలి సత్యనారాయణ, గురుగుబిల్లి ప్రభాకర్ రావు, చిలకలపల్లి సురేష్ గురుగుబెల్లి అప్పలనాయుడు, మొండేటి కూర్మారావు, చంద్రయ్య, అత్తులూరి రవికాంత్,విజయ్ తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థులు మెచ్చేలా.. పోషకాహారం ఇచ్చేలా..

**-కొత్త మెనూ రూపకల్పనలో పోషకాలతో పాటు పిల్లల ఇష్టాఇష్టాలకూ ప్రాధాన్యం.**

**-కార్యశాల ద్వారా భాగస్వామ్య పక్షాల నుంచి సూచనలు, సలహాల స్వీకరణ**

**-సమష్టి బాధ్యత, నిబద్ధతతోనే మధ్యాహ్న భోజన పథకం ద్వారా మంచి ఫలితాలు**

**-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన**





ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) :చిన్నారుల్లో ఆకలి, పోషకాహార లోపం, హాజరు తక్కువగా ఉండటం వంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అమలుచేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం మెనూను విద్యార్థులు మరింత మెచ్చేలా.. ఇష్టపడేలా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని.. కొత్త మెనూ రూపకల్పనలో పోషకాలతో పాటు విద్యార్థుల ఇష్టాఇష్టాలను కూడా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సృజన ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం కార్యక్రమంపై కార్యశాల జరిగింది. ఈ వర్క్‌షాప్‌లో ప్రస్తుతం అమలవుతున్న మెనూలో చేయాల్సిన మార్పులపై స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఛైర్మన్లు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, కుక్ కమ్ హెల్పర్ల నుంచి అభిప్రాయాలు తీసుకున్నారు. అదే విధంగా ఈ నెల 27వ తేదీన ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తీసుకున్న విద్యార్థుల వివరాలను విద్యాశాఖ అధికారులు వివరించారు. మొత్తం 89,713 మంది విద్యార్థులకు గాను 78,402 మంది హాజరుకాగా, వీరిలో 90.34 శాతం మేర అంటే 70,829 మంది మధ్యాహ్న భోజనం తీసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ తరగతి గదిలో ఏ ఒక్క విద్యార్థీ ఆకలితో ఉండకూడదని, పాఠశాలల్లో నమోదుతో పాటు హాజరు శాతాన్ని పెంచడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు, సామాజిక సాధికారత సాధించేందుకు ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తోందని.. ప్రతిఒక్కరూ సమష్టి బాధ్యత, నిబద్ధతతో కార్యక్రమం అమల్లో భాగస్వామ్యం కావడం వల్ల కార్యక్రమం మెరుగైన ఫలితాలు ఇస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులను తమ పిల్లలుగా భావించి ప్రతి అంశంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పటిష్ట పర్యవేక్షణ, సమన్వయంతో కార్యక్రమం అమల్లో కీలకపాత్ర పోషిం చాలన్నారు. ప్రస్తుతం అమలవుతున్న మెనూలో హాట్ పొంగల్, సాంబార్ బాత్ వంటివాటిని ఈ ప్రాంత పిల్లలు ఇష్టపడటం లేదని గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాంతాల వారీగా ఆహారపు అలవాట్లు, పోషకాలకు ప్రాధాన్యమిస్తూనే మరోవైపు పిల్లల ఇష్టానికి కూడా ప్రాధాన్యత ఇచ్చేలా, ప్రతి విద్యార్థి పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా మెనూలో మార్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందని.. ఈ క్రమంలోనే మండల, జిల్లాస్థాయిలో భాగస్వామ్య పక్షాల నుంచి అభిప్రాయాలు తీసుకోవడం జరుగుతోందని.. వీటి ఆధారంగా నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు. కార్యశాలలో డీఈవో యూవీ సుబ్బారావు, ఏడీ (మిడ్ డే మీల్స్) కేవీఎన్ కుమార్, న్యూట్రిషనిస్టు డా. సుష్మ, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఛైర్మన్లు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, కుక్ కమ్ హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఐక్యతను కోరిన జాషువ

-తన కవితల ద్వారా గుర్రం జాషువా మూఢాచారాలను ప్రశ్నించారు,

-దళితుల జీవన విధానాన్ని అద్దం పట్టేలా కావ్యాలు రాశారు,

-తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన సేవలు ఎల్లకాలం గుర్తుంటాయి.

-ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.




ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) :కాలంతో పోటీ పడి జీవించే మహాకవి గుర్రం జాషువ అని, ప్రతినిత్యం ప్రజల నాలుకల మీద ప్రతిధ్వనించే జాషువ పద్యాలు ఎప్పుడు చదివినా తాజాగా ఉంటాయని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు ఏర్పాటు చేసిన జాషువా ఫౌండేషన్ నందిగామ వారి ఆధ్వర్యంలో జాషువా 129వ జయంత్యోత్సవ వేడకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, జాషువా అంటే 'గబ్బిలం' గుర్తొస్తోందని, ఆయన కవిత్వంలో మానవత్వం, సామాజికత, నైతికత, దార్శనికత కనిపిస్తాయన్నారు. సమాజం కోసమే బతికి, అసమానతల అంతానికి పంతం పట్టన కవి జాషువా అన్నారు. దేశాభిమానం, జాతీయాభిమానం ఉన్న తెలుగు కవి అని, ఆయన సాహిత్యాన్ని సామాన్య జనంలోకి తీసుకెళ్ళాలన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్యమైన రచనలు చేసి తెలుగు సాహిత్యానికందించిన కీర్తి పతాక జాషువా అని స్పష్టం చేసారు. మానవ మనుగడకు అడ్డు వచ్చే విద్రోహాలను, జీవించే హక్కును కాలరాచే కుట్రలను వ్యతిరేకించి వాటిని ఎదుర్కొనే శక్తి యుక్తులను తన కవిత్వం ద్వారా జాషువ ప్రచారం చేశాడన్నారు. ఆయన కవిత్వం ఓ ఉప్పెన కూడా..! ఆయన తన కలం అనే ఆయుధంతో వర్ణ వ్యవస్థను, మతాంధకారాన్ని, సాంఘిక దురాచారాలను ఎత్తి చూపారన్నారు. ఎన్నో ఏళ్లుగా తాను చవిచూసిన వివక్ష, తనపై వచ్చిన విమర్శలను ధీటుగా ఆయన సమాధానమిచ్చారన్నారు.ఆయన కవిత్వంపైన ఆనాటి ఉద్యమాల ప్రభావం కనిపించిందని గుర్తు చేసారు. స్వర్గీయ తంగిరాల ప్రభాకర రావు గారు ఎప్పుడూ ఎక్కువగా పుస్తకాలు చదివేవారని, సాహిత్యం పట్ల మక్కువ ఎక్కువన్నారు. జాషువా ఫౌండేషన్ - స్నేహ క్లబ్, ఆనంద్ ఎలక్ట్రికల్స్ అండ్ ఈవెంట్స్, సోల్స్ సొసైటీ - జెఎసీ ఫర్ పీపుల్స్ రైట్స్ వారి ఆధ్వర్యంలో కోట శామ్యూల్ రవీంద్రనాధ్ మరియు మందా స్వామిదాసు నిర్వాహకులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ కమీషనర్, కౌన్సిలర్లు, స్థానిక కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ వర్ష బాలకృష్ణ సంస్మరణ సభ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు




ఎటపాక సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : వైయస్సార్సీపి ఎంపీటీసీ వర్షా బాలకృష్ణ సంస్మరణ సభ కన్నాయి గూడెం లోని వారి స్వగృహం నందు, జరుపగా వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దివంగత వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ,వర్షా బాలకృష్ణ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. మొదటగాగుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు... ఈ సంస్మరణ సభకు మండల వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు పాల్గొని ప్రియతమ దివంగత ఎంపీటీసీ వర్షా బాలకృష్ణ కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.



## బోధన్ రూరల్ సిఐ గా విజయ్ బాబు బాధ్యతల స్వీకరణ




నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) :బోధన్ రూరల్ సిఐగా విజయ్ బాబు శు క్రవారం బాధ్యతలను స్వీకరించారు గతంలో పనిచేసిన సిఐ నరేష్ కుమార్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో విజయ్ బాబు బదిలీపై వచ్చారు బాధ్యతలు స్వీకరించిన ఆయన రూరల్ సర్కిల్ పరిధిలోని వివిధ మండలాలలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు న్యాయం కోసం వచ్చే వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు

# తిరుపతి లడ్డు పై సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ప్రాయశ్చిత పూజా కార్యక్రమాలు



రేపల్లె సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) :బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరుపతి లడ్డు ప్రసాదం పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ప్రాయశ్చిత్త పూజను రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రియతమ నేత డాక్టర్ ఈవూరి గణేష్ ఆధ్వర్యంలో విశేషమైన పూజలు జరిపించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి తిరుమల దర్శనానికిడిక్లరేషన్ అనేది ప్రభుత్వం తెరమీదకు తీసుకురావడం కుట్రలో భాగమే అని ఆయన వ్యాఖ్యానించారు . పూజ కార్యక్రమం తర్వాత ప్రసాదాలను అందరికీ ఆయన చేతుల మీదుగా అందించారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉదయం లేచిన దగ్గర నుండి ప్రతి విషయంలోనూ ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఎన్ని అబద్ధాలు అయినా ఆడటానికి వెనుకాడని ఆయన దుయపడ్డారు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా శనివారం దేవాలయాల్లో ప్రాయశ్చిత పుజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు ఇప్పటికే చంద్రబాబు నాయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పై తీసిన వియోగాలు అబద్ధాలని ప్రజల కు తెలుసుకోవడంతో దిక్కుతోచని పరిస్థితులు మరొక అబద్ధానికి తరలించారు అన్నారు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డిని తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లకుండా ఆపి ఇప్పుడు మేము ఆపలేదు కావాలనే జగన్మోహన్ రెడ్డి వెళ్లలేదు డిక్లరేషన్ ఫామ్ మాత్రమే అడిగేమని చెప్పటం ప్రజలు గమనిస్తున్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు అందించలేదా దైవ దర్శనం చేసుకోలేదా లడ్డు ప్రసాదాలు తినలేదా వీటికి తినలేదని మీరేమైనా తెలియజేయగలరా అంటూ ముఖ్యమంత్రి కి సవాల్ విసిరారుఈ కార్యక్రమంలో కావూర్ ఎంపిటిసి సుబ్బయ్య ,మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి , బగ్గారెడ్డి ,నాగేశ్వర పాపారావు గౌడ్ ,భాషా ,సుభాని ,వార్డ్ మెంబర్ అరుణ్ ,రవి రెడ్డి ,సుబ్బారెడ్డి ,కాశీ ప్రభాకర్ రావు తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు

# చెట్టును ఢీ కొన్న లారీ... డ్రైవర్ మృతి.



నిజామాబాద్ జిల్లాసెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) :చెట్టును ఢీ కొని లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటన ఇందల్వాయి మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ మనోజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం....మంచిర్యాల జిల్లా దేవాపూర్ మానడంలోని కాశిపేట గ్రామానికి చెందిన బిస్మిల్లా ఖాన్(35). లారీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తాడు. ఈ మేరకు అంసంపల్లి నుంచి ఇందల్వాయి వైపుగా వెళ్తున్న సిమెంట్ లారీ ప్రమాదవశాత్తు లింగాపూర్ వద్ద రోడ్డుకు పక్కన ఉన్న చెట్టుకి ప్రమాదవశాత్తు ఢీకొనడంతో డ్రైవర్ మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు వరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ప్రథమ మహాసభ ను జయప్రదం చేయాలి



రేపల్లె సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) :ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సి ఐ టి యు,బాపట్ల జిల్లా "ప్రథమ మహాసభ" సందర్భముగా 03-10-2024, ఉదయం 10-00గం బాపట్ల జిల్లా,భట్టిప్రోలులోని కామ్రేడ్ దివి లీలాంబరరావు సెంటర్ (రథం సెంటర్) నందు గల కామ్రేడ్ బట్టు. వీరనారాయణమూర్తి హాలు (రైలుపేట సొసైటీ మగ్గాల షెడ్డు) నందు "చేనేతకు శాశ్వత రక్షణ"అనే అంశం పై సదస్సు జరుగుతుందిని సదస్సుకు రేపల్లె నియోజకవర్గం పరిధిలో ఉన్న చేనేత కార్మికులందరూ హాజరుకావాలనిలి ఇసుకపల్లి, పేటేరు,ఓల్డ్ టౌన్ చేనేత కార్మికులను కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం సీఐటీయూ బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు మురుగుడు.సత్యనారాయణ తెలిపారు,ఇసుకపల్లి చేనేత సొసైటీ వద్ద ఆయన మాట్లాడుతూ ఈ సభకు ముఖ్యఅతిథులు డి.రమాదేవి ఐద్వా (మహిళా సంఘం) రాష్ట్ర ప్రధానకార్యదర్శి,పి.బాలకృష్ణ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సిఐటియురాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీ జి.వి.నాగేశ్వరరావు టి.డి.పి. చేనేతవిభాగం రాష్ట్ర నాయకులు, పి.కొండయ్య బాపట్ల జిల్లా వృత్తి సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ కె.శివదుర్గారావుఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సిఐటియురాష్ట్ర అధ్యక్షులు సత్తెనపల్లి చేనేత సహకార సంఘ మాజీఅధ్యక్షులు, జి.బాలాజి, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఏఐటియుసి బాపట్ల జిల్లా సమితి నాయకులు,శ్రీమతి తిరువీధుల ఉదయభాస్కరి బాలాజి జెడ్పిటిసి భట్టిప్రోలు పాల్గొంటున్నారని ఈ సదస్సులో చేనేత కార్మికులు,సహకార సంఘాల నాయకులు, సిబ్బంది,చేనేత అభిమానులు అందరూ పాల్గొని సదస్సును జయప్రదము చేయవలసినదిగా కోరుతున్నాము. సదస్సులో క్రింది అంశాలు చేనేత పై కేంద్ర ప్రభుత్వం వేసిన జి.యస్.టి. పూర్తిగా రద్దుచేయాలి.చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ ను ఖచ్చితంగా అమలు జరపాలి.చేనేత కార్మికుల సమస్యలను చర్చించే ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డును పునరుద్ధరించాలి, నేతన్న నేస్తం పథకాన్ని పునరుద్దరించి షెడ్డు కార్మికులకు,సహకార సంఘాలలో నేస్తున్న కార్మికులకు మరియు అనుబంధ వృత్తులవారికి అమలు జరపాలి.చేనేత సహకార సంఘాలకు రావలసిన ఆప్కో బకాయిలు, ప్రభుత్వం నుండి రావలసిన యార్న్ సబ్సిడి, పావలా వడ్డీ, త్రిఫ్ట్ ఫండ్ కంట్రిబ్యూషన్ తదితరాలను వెంటనే విడుదల చేయాలి.ఇండ్లు లేని చేనేత కార్మికులకు 3 సెంట్ల స్థలం కేటాయించి, మగ్గం షెడ్డుతో కూడిన పక్కా ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలి.చేనేతకు రాష్ట్ర బడ్జెట్లో 2 వేల కోట్లు కేటాయించాలి. చేనేత కార్మికులకు వెల్ఫేర్ ఫండింగ్ బోర్డు ఏర్పాటు చేయాలి.ప్రకృతి విపత్తులలో చేనేత కార్మికులకు నష్టపరిహార జి.ఓ.ను పునరుద్ధరించాలి.చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు పునరుద్ధరించి సంవత్సరానికి 50వేలు కేటాయించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టాలని చర్చించినట్లు తెలిపారు ఈ ప్రచార కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లాఅధ్యక్షులు సిహెచ్. మణిలాల్ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దీపాల. సత్యనారాయణ ప్రజాసంఘాల నాయకులు జి.నాగరాజు,కె.రమేష్పాల్గొన్నారు...

# మన ఇల్లు మన గౌరవం కలెక్టర్ మురళి

## కమిషనర్ నిర్మల్ కుమార్



బాపట్ల సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం మూలపాలెం రోడ్6 లోని ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ కాలనీ నందు జరిగింది. ఈ కార్యక్రమమునకు బాపట్ల జిల్లా కలెక్టర్ జి వెంకట మురళి హాజరై మన ఇల్లు మన గురించి మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణం ఇంకా పూర్తి చేసుకోనివారు త్వరిత గతిన నిర్మించినట్లయితే బిల్లులు వెంటనే చెల్లిస్తామని,ఆర్థికంగా కష్టాలలో ఉన్నవారికి బ్యాంకుల మెప్మా సమన్వయంతో బ్యాంకులనుండి లోను ఇప్పించుటలో సహాయం చేయగలము అని తెలియజేసారు మరియు రోడ్లు, మంచినీటి వసతులు త్వరలో పూర్తి చేస్తాము అని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి.ప్రసాద్ , జిల్లా బీసీ సంక్షేమ అధికారి శివలీల, మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్,గృహ నిర్మాణ శాఖ అధికారులు, పురపాలక సంఘ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తుది ఓటరు జాబితా విడుదల..



నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని ఎంపిడివో సతీష్ కుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాయలంతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యయాలల్లోని నోటీస్ బోర్డు పై ఓటరు జాబితాను అతికించడం జరిగిందన్నారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఓటర్ల జాబితాను వార్డుల వారీగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో అదే విధంగా నోటీసు బోర్డులపై ఉంచబడిందన్నారు. ఆయా గ్రామాల ప్రజలందరు తమ తమ సంబంధిత వార్డులో ఓటర్ నమోదును చూసుకోవాలని తెలిపారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

## 'దిశా' సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్



నిజామాబాద్, సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శనివారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై ఎజెండా అంశాల వారీగా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని అన్నారు. మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి వద్ద రోడ్డు నిర్మాణంతో పాటు ఆయా చోట్ల రహదారుల నిర్మాణ పనులు మందకొడిగా సాగుతున్నాయని అన్నారు. ఈ పెండింగ్ పనుల విషయమై చర్చించేందుకు అక్టోబర్ రెండవ వారంలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులందరూ ఈ సమావేశానికి హాజరయ్యేలా చూడాలన్నారు. సకాలంలో పనులు పూర్తయి ప్రజలకు వసతులు అందుబాటులోకి వచ్చేలా అధికారులు చొరవ చూపాలని హితవు పలికారు. వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆయా పనులు ఏ దశల్లో కొనసాగుతున్నాయి, వెచ్చించిన నిధుల వివరాలను తెలుపుతూ సమగ్ర నివేదికలు తనకు సమర్పించాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, ఫారెస్ట్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి కేంద్రం ద్వారా మంజూరైన నిధుల గురించి ఎం.పీ ప్రశ్నించగా, పీఎంశ్రీ పథకం కింద జిల్లాలో 40 పాఠశాలలకు కేంద్రం ద్వారా రూ. 20 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వాటిని అదనపు తరగతి గదుల నిర్మాణాలు, లైబ్రరీలు, ప్రయోగశాలలు, క్రీడా పరికరాలు, మైదానాల అభివృద్ధి కోసం వెచ్చిస్తున్నామని డీఈఓ దుర్గాప్రసాద్ తెలిపారు. అదేవిధంగా అమృత్ పథకం కింద జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలకు రూ. 335 కోట్ల నిధులు మంజూర య్యాయని ప్రజారోగ్య శాఖ ఈ.ఈ తిరుపతి కుమార్ ఎం.పీ దృష్టికి తెచ్చారు. ఈ నిధులతో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపరుస్తున్నామని, భూగర్భ డ్రైనేజీ పెండింగ్ పనుల పూర్తికి కూడా అమృత్ పథకం నిధులను వెచ్చిస్తున్నామని అన్నారు. అటవీ శాఖకు 'కాంపా' పథకం ద్వారా మంజూరైన నిధులను సక్రమంగా వెచ్చిస్తూ పచ్చదనాన్ని పెంపొం దించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎం.పీ అర్వింద్ ఫారెస్ట్ అధికారులకు సూచించారు. పీ.ఎం విశ్వకర్మ పథకం అమలు తీరు గురించి ఎం.పీ ఆరా తీయగా, జిల్లాలో 23583 మంది దరఖాస్తులు చేసుకున్నారని, నల్గొండ తరువాత నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందని పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు 2592 మందికి శిక్షణ కూడా పూర్తి చేశామని వివరించారు. కాగా, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రొటోకాల్ పాటించడం లేదని ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి సమావేశంలో ఆక్షేపణ తెలిపారు. దీనిపై ఎం.పీ స్పందిస్తూ, ప్రొటోకాల్ ఉల్లంఘన జరగకుండా అధికారులు సంబంధిత ఎం.పీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులకు తప్పనిసరి ముందస్తుగానే తగిన సమాచారం అందించాలని అన్నారు. ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

### ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్ కు సన్మానం

కాగా, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ హన్మంత్ రావు పదవీ విరమణ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని దిశా సమావేశం ముగిసిన అనంతరం ఎం.పీ అర్వింద్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. సుమారు 38 సంవత్సరాల పాటు హన్మంత్ రావు అందించిన సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తించిన సందర్భంగా ఎదురైన అనుభవాలను హన్మంత్ రావు ఈ వేదికగా పంచుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీఓ సాయాగౌడ్, వివిధ శాఖల అధికారులు, దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

## 'దిశా' సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్





నిజామాబాద్ సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శనివారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై ఎజెండా అంశాల వారీగా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని అన్నారు. మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి వద్ద రోడ్డు నిర్మాణంతో పాటు ఆయా చోట్ల రహదారుల నిర్మాణ పనులు మందకొడిగా సాగుతున్నాయని అన్నారు. ఈ పెండింగ్ పనుల విషయమై చర్చించేందుకు అక్టోబర్ రెండవ వారంలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులందరూ ఈ సమావేశానికి హాజరయ్యేలా చూడాలన్నారు. సకాలంలో పనులు పూర్తయి ప్రజలకు వసతులు అందుబాటులోకి వచ్చేలా అధికారులు చొరవ చూపాలని హితవు పలికారు. వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆయా పనులు ఏ దశల్లో కొనసాగుతున్నాయి, వెచ్చించిన నిధుల వివరాలను తెలుపుతూ సమగ్ర నివేదికలు తనకు సమర్పించాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, ఫారెస్ట్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి కేంద్రం ద్వారా మంజూరైన నిధుల గురించి ఎం.పీ ప్రశ్నించగా, పీఎంశ్రీ పథకం కింద జిల్లాలో 40 పాఠశాలలకు కేంద్రం ద్వారా రూ. 20 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వాటిని అదనపు తరగతి గదుల నిర్మాణాలు, లైబ్రరీలు, ప్రయోగశాలలు, క్రీడా పరికరాలు, మైదానాల అభివృద్ధి కోసం వెచ్చిస్తున్నామని డీఈఓ దుర్గాప్రసాద్ తెలిపారు. అదేవిధంగా అమృత్ పథకం కింద జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలకు రూ. 335 కోట్ల నిధులు మంజూరయ్యాయని ప్రజారోగ్య శాఖ ఈ.ఈ తిరుపతికుమార్ ఎం.పీ దృష్టికి తెచ్చారు. ఈ నిధులతో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపరుస్తున్నామని, భూగర్భ డ్రైనేజీ పెండింగ్ పనుల పూర్తికి కూడా అమృత్ పథకం నిధులను వెచ్చిస్తున్నామని అన్నారు. అటవీ శాఖకు 'కాంపా' పథకం ద్వారా మంజూరైన నిధులను సక్రమంగా వెచ్చిస్తూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎం.పీ అర్వింద్ ఫారెస్ట్ అధికారులకు సూచించారు. పీ.ఎం విశ్వకర్మ పథకం అమలు తీరు గురించి ఎం.పీ ఆరా తీయగా, జిల్లాలో 23583 మంది దరఖాస్తులు చేసుకున్నారని, నల్గొండ తరువాత నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందని పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు 2592 మందికి శిక్షణ కూడా పూర్తి చేశామని వివరించారు. కాగా, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రొటోకాల్ పాటించడం లేదని ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి సమావేశంలో ఆక్షేపణ తెలిపారు. దీనిపై ఎం.పీ స్పందిస్తూ, ప్రొటోకాల్ ఉల్లంఘన జరగకుండా అధికారులు సంబంధిత ఎం.పీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులకు తప్పనిసరి ముందస్తుగానే తగిన సమాచారం అందించాలని అన్నారు. ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

### ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్ కు సన్మానం

కాగా, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ హన్మంత్ రావు పదవీ విరమణ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని దిశా సమావేశం ముగిసిన అనంతరం ఎం.పీ అర్వింద్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. సుమారు 38 సంవత్సరాల పాటు హన్మంత్ రావు అందించిన సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తించిన సందర్భంగా ఎదురైన అనుభవాలను హన్మంత్ రావు ఈ వేదికగా పంచుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీఓ సాయాగౌడ్, వివిధ శాఖల అధికారులు, దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# కవి పితామహుడు, కవి విశారద, నవయుగ కవి చక్రవర్తి, విశ్వ కవి గుర్రం జాషువా 129వ జయంతి



బాపట్ల సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : పట్టణంలోని వివాకానంద కాలనీ లో గల ఎంపీ కార్యాలయం నందు ఈరోజు కవి పితామహుడు, కవి విశారద, నవయుగ కవి చక్రవర్తి, విశ్వ కవి గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాపట్ల పార్లమెంటు సభ్యులు లోక్సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ సతీమణి తెన్నేటి శిరీష మాట్లాడుతూ గుర్రం జాషువా తన బాల్యం నుండి వివక్షను ఎదుర్కొని భావ కవిత్వాన్ని పక్కకు నెట్టి సామాజిక ప్రయోజనాల కోసం ఎన్నో రచనలను రచించి ఆధునిక తెలుగు కవులలో గొప్ప కవిగా పేరుగాంచారని కొనియాడారు. ఒక దళిత యువకుడ్ని కథానాయకుడిగా మలచి ఆనాటి మూఢాచారాల సమాజంపై ఒక పదునైన అస్త్రంగా ఆయన రచించిన గబ్బిలం ఒక మహా ఖండకావ్యం గా ఆరోజుల్లో పెను సంచలనం సృష్టించిందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పటాన్ రాజేష్, ప్రకాష్, ప్రసాద్, కొండలు, నాగార్జున, వంశీ మరియు జనసేన నాయకులుబ్రహ్మం రాజేంద్ర, బిజెపి నాయకులు నరేంద్ర గుప్తా తదితరులు పాల్గొన్నారు

# 15 ఫోన్లు రికవరీ చేసిన రైల్వే పోలీసులు..




నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో అనగా ట్రైన్లో గాని ప్లాట్ఫామ్ పైన గానీ ప్రజల యొక్క ఫోన్లు పోయిన వెంటనే మాకు ఫిర్యాదు చేయడం జరిగింది. దానిలో భాగంగా మేము ఈ నెలలో మొత్తం 15 ఫోన్లు రికవరీ చేసినాము ఈ ఫోన్లన్నీ రికవరీ చేయడంలో మెయిన్ గా సిఈ ఆర్ ఐ పోర్టల్ చాలా ఉపయోగపడ్డది మేము ఇట్టి అప్లికేషన్ యందు అప్లోడ్ చేసి దాని ద్వారా ట్రెస్ బిలిటీ తీసుకొని ఎవరి దగ్గర అయితే ఫోన్ ఉన్నాయో వారి దగ్గర నుంచి రికవరీ చేసినాము రికవరీ చేసిన ఫొన్స్ వాటి యొక్క ఓనర్స్ కు అప్పగించడం జరుగుతుంది రైల్వే ఎస్సై సాయి రెడ్డి తెలిపారు

# కబ్జాకు కు గురవుతున్న తెలంగాణ యూనివర్సిటీ భూములను కాపాడండి

## జిల్లా కలెక్టర్ గారికి పి.డి.ఎస్.యూ వినతి



నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : తెలంగాణ యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిని కాపాడాలని ప్రగతీ శీల ప్రజాసౌమ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ జిల్లా కలెక్టర్ గారిని కోరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు గారిని పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయానికి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 578 ఎకరాల స్థలానికి కేటాయించడం జరిగిందని, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు 50 ఎకరాల స్థలం కబ్జా చేశారని, విద్యార్థి పోరాటాలతో మరియు జిల్లా కోర్టులో కేసు వేసి విజయం సాధించడం జరిగిందన్నారు, ప్రస్తుతం యూనివర్సిటీ భూమిని హైకోర్టులో కేసు వేసి అన్యాయంగా అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ గుప్పిట్లోకి తెచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని, యూనివర్సిటీ కి చెందిన ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు ప్రిన్స్,రవీందర్,శివసాయి, వంశి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం..



పొన్నూరు సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లులకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం తోపాటు ఉచిత వైద్య సేవలు అందుతాయని పొన్నూరు ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ శ్యామల అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్ డబ్ల్యు పాఠశాల లోని అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమంలో మాట్లాడారు. ఆహారంతో పాటు చిరుధాన్యాలను తీసుకోవడం వలన రక్తహీనత తగ్గుతుందని తద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని ఆమె సూచించారు. వైద్య సిబ్బంది సువార్త కుమారి అంగన్వాడీ కేంద్రాలలో ఉచిత వైద్యం పొందవచ్చని ఆమె సూచించారు. సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు తల్లిలు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఏపికుంట గ్రామంలో సెక్రటరీ ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవం గ్రామసభ కార్యక్రమం



టి. నరసాపురం సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టి. నరసాపురం మండలం వేపుకుంట గ్రామంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం జరిగింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన



మన ఇల్లు మన గౌరవం గ్రామసభల్లో సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభల్లో భాగంగా టీ. నర్సాపురం మండలంలో ఏపిగుంట పంచాయతీ లో జరిగిన గ్రామ సభల్లో పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి అధికారులు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అడపా నాగరాజు సర్పంచ్. టిడిపి సీనియర్ నాయకులు కోరుకొండ భద్రం .(జనసేన, తెలుగుదేశం, బిజెపి) కూటమి నాయకులు, గ్రామ యువత, మహిళలు, పెద్దలతో కలిసి ఉత్సాహంగా పాల్గొని గ్రామ అభివృద్ధి పై అభిప్రాయాలు తెలియజేసి, నిర్ణయాలు తీసుకోవడ జరిగింది గ్రామంలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలు మంచినీటి సమస్య పారిశుధ్య సమస్య పరిష్కార దిశగా అడుగులు వేద్దామని గ్రామం నిర్ణయించడం జరిగింది

## దద్దాల ఆధ్వర్యంలో వెంకన్నకు ప్రత్యేకపూజలు

-తిరుపతి లడ్డుపై ఆరోపణలు అర్ధరహితము

-భారీగా తరలి వచ్చిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు

-సంక్షేమ పథకాలు అమలు చెయ్యలేక తెరపైకి లడ్డు వ్యవహారం

-కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన దద్దాల



కనిగిరి సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శనివారం కనిగిరి పట్టణంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతున్న మేనిఫెస్టోలో చెప్పిన సంక్షేమ పథకాలు అమలు చేయలేక దానిని మభ్య పెట్టేందుకే శ్రీవారి లడ్డు వివాదం తెరపైకి తీసుకొచ్చారని ఎద్దేవాచేశారు. తిరుపతి లడ్డుపై కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు అర్ధరహితము అని పేర్కొన్నారు. అనవసర ఆరోపణలు ఆపి ప్రజా పాలనపై దృష్టిపెట్టాలని ఆయన హితువు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మాజీ పి డి సి సి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి,కనిగిరి ఎంపీపీ దంతులూరు ప్రకాశం,పీ సి పల్లి జడ్పిటిసి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షులు బర్రా రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ బుజ్జి, పామూరు మండలం సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, పాముర జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, కౌన్సిలర్లు మురళి,రాజీవ్, టౌన్ యూత్ అధ్యక్షులు రసూల్, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అంతర్గాం మండలంలో వరి పొలాలను పరిశీలించిన - జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, అంతర్గం వ్యవసాయ అధికారి కే సతీష్....



రామగుండం సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని మండల వ్యవసాయ వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి ,అంతర్గం వ్యవసాయాధికారి కే సతీష్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రస్తుతం వరిలో సుడిదోమ బ్యాక్టీరియా ఎండు తెగులను గమనించడం జరిగిందని, దీనికి రైతులు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో సూచించడం జరిగింది. దీనిలో భాగంగానే సుడిదోమ నివారణకు పొలంలో నీటిని తొలగించి వరి ఫైరు మొదలపై పడేలా, లీటర్ నీటికి 0.4 గ్రాముల డైనతో ఫ్యూరన్ 20% ఎస్ జి లేదా 0.6 గ్రాముల పై మెట్రోజెన్ 50 శాతం డబ్ల్యూ జి పిచికారి చేయాలని, బ్యాక్టీరియా ఎండు తెగులు నివారణకు యూరియా అమ్మోనియా వంటి ఎరువులను వేయడం తాత్కాలికంగా ఆపివేయాలని, కాపర్ హైడ్రాక్సైడ్ 400 గ్రాములు, స్ట్రే మైసిన్ సల్ఫేట్ 0.60 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేయాలని, కాపర్ సిలింద్ర నా శీనులను పూత దశలోని వారిలో పిచికారి చేయరాదని చివరిదాపగా ఫొటోస్ చెరువును తప్పకుండా వాడాలని, రైతులకు అవగాహన చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, అంతర్గాం మండల వ్యవసాయ అధికారి కే సతీష్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి ,మండల వ్యవసాయ అధికారి కే సతీష్ ,మండల ఏ ఈ ఓ రమేష్, రైతులు పాల్గొన్నారు.

## చీమలమర్రిని పరామర్శించిన దద్దాల



కనిగిరి సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : కనిగిరి పట్టణం పాతూరులో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఎంపీడీవో మరియు రాజకీయ సలహాదారులు చీమలమర్రి ప్రసాద్ ను కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ శనివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్యయోగ క్షేమాలను అడిగితెలుసుకున్నారు.ప్రసాద్ ను పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ ప్రసాద్ రెడ్డి, జడ్పీటీసీ కస్తూరి రెడ్డి,సూరసాని మోహన్ రెడ్డి, కౌన్సిలర్ పులి శ్రీనివాసరెడ్డి,పిల్లి లక్ష్మీ నారాయణ రెడ్డి, ఆవుల . భాస్కర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి , స్వర్ణ ఏడుకొండలు రెడ్డి తదితరులు ఉన్నారు

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలో విజయం సాధించిన విద్యార్థిని స్నేహితను అభినందించిన - ప్రధానోపాధ్యాయురాలు ఏం. సంగీత....



రామగుండం సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : అంతర్గాం మండలం పొట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ. తరగతి విద్యార్థిని జి స్నేహిత ఈనెల 21, 22, 23 తేదీలలో సిరిసిల్లలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొని, ప్రతిభ కనబరిచినట్లు ప్రధానో పాధ్యాయురాలు ఎం. సంగీత తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు ఎం.సంగీత మాట్లాడుతూ, గతం వారం రోజులుగా జరిగిన సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలో సిరిసిల్లలో జరగడం జరిగింది. దీనిలో భాగంగానే పాఠశాల నుండి రాష్ట్రస్థాయి క్రీడలలో రాణించడం, పొట్యాల గ్రామానికి, మా పాఠశాలకు స్నేహిత రాష్ట్రస్థాయిలో మా పేరును తేవడం మేము చాలా అదృష్టంగా భావిస్తున్నామని ,మాకు పేరు ప్రతిష్టలు తెచ్చిన స్నేహితకు వారి తల్లిదండ్రుల తరపున, మా పాఠశాల తరపున, గ్రామం తరపున, మా ఉపాధ్యాయ బృందం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రత్యేకంగా అభిమందనాలు తెలియపరుస్తున్నట్టు ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం. సంగీత తెలిపారు. అభినందించిన వారిలో ఉపాధ్యాయురాలు ఎం.సంగీత, ఫిజికల్ డైరెక్టర్ ఆర్. తిరుపతి, పాఠశాల చైర్మన్ విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, ఆమెను అభినందించడం జరిగింది.

## ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల అండర్ 14,19 క్రీడోత్సవాలు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం

### కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : హసన్ పర్తి మండల అండర్ 14,19 క్రీడోత్సవాలను జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల నందు ప్రారంభించిన 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అనంతరం స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తడి,పొడి మరియు హానికారకమైన చెత్త గురించి వివరించి వాటిని వేరు చేయడం వలన కలిగే ప్రయోజనాలను, కలిపి వెయడం వలన జరిగే అనర్ధాల గురించి వివరించడం జరిగింది అదే విధంగా సింగల్ యౌజ్ ప్లాస్టిక్ నీ వాడడం వలన కలిగే అనర్థాల గురించి వివరించి విద్యార్థుల చే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది..ఈ కార్యక్రమం లో వావ్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పవన్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, శానిటరీ జవాన్స్ నాగరాజు, లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## గోదావరి నదిలో గల్లంతైన వ్యక్తి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు....



రామగుండం సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : నాడు మధ్యాహ్నం గోదావరి నదిలో తన స్నేహితులతో స్నానానికి వెళ్లి,గల్లంతైన సుదర్శి బాలరాజు కోసం గోదావరిఖని ఏసీపి ఎం.రమేష్ ఆధ్వర్యంలో ... గోదావరిఖని 2 టౌన్ పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతయిన ప్రదేశం అయిన సమ్మక్క గద్దల వద్ద గోదావరి నదిలో గజ ఈతగాల్ల తో వెతికించడం జరిగింది. ఈరోజు ప్రత్యేకంగా తెప్పించిన స్పీడ్ బోటు తో కూడా గోదావరి నది బ్రిడ్జి దగ్గర నుండి సుందిళ్ళ బ్యారేజ్ వరకు వాళ్ళ బంధువులతో కలిసి, ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు, కానీ మృతిని జాడ ఎక్కడ తెలియలేదు. ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటి ప్రవాహం విడుదల చేయడం వలన నీటి ప్రవాహ వేగానికి ఇంకా ముందుకు వెళ్లి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఇందులో ఫైర్ స్టేషన్ సిబ్బంది సహాయం కూడా తీసుకున్నారు. గోదావరి నది పరివాహక ప్రాంత సమీప పోలీస్ స్టేషన్లకు కూడా సమాచారం ఇచ్చామని,ఏదైనా గుర్తుతెలియని శవం కనబడితే,సమాచారం ఇవ్వవలసిందిగా కోరామని, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపి ఎం.రమేష్, గోదావరిఖని టూ టౌన్ సిఐ ఎన్ ప్రసాద్ రావు ఎస్ఐ లు వెంకటేశ్వర్, ఫరీద్ లు మరియు కానిస్టేబుళ్లు కృష్ణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, భార్గవ్,రవి,రాజేందర్, రాజయ్య,కిరణ్ కనకయ్య,రాజ్ కుమార్ లు, ఫైర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ మరియు సిబ్బంది,గజ ఈతగాళ్లు మరియు స్పీడ్ బోర్డ్ డ్రైవర్ వంశీ పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 117 జయంతి ఘననివాళి అర్పించిన కందుల వేణు వర్ధన్.



పొన్నూరు సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : భారతదేశ స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ 117 జయంతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ ఘనంగా నిర్వహించారు. శనివారం ఆయన నివాసం వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ భగత్ సింగ్ 28-09-1907న సర్దార్ కిషన్ సింగ్ ం విద్యవతి అనే పుణ్య దంపతులకు జన్మించారు. భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య పోరాట యోధుడు, విప్లవ వీరుడు,త్యాగాల శురుడు, ఉరికోయ్యని ముద్దాడిన పరమధీరుడు పోరాడితే పోయేదేవి లేదు బానిస సంకెళ్లు తప్ప భగత్ సింగ్ చెప్పారు. ఒక్క మనిషి మరో మనిషిని దోచుకునే అవకాశం లేని సంపూర్ణ స్వేచ్ఛ కల సమాజ స్థాపన అవసరమని నొక్కి చెప్పిన భగత్ సింగ్ ఇలా ఎన్నో త్యాగాలు చేసిన పోరాట యోధుడు విప్లవ వీరుడు భగత్ సింగ్ కందుల వేణు వర్ధన్ కొనియాడారు.

## కొత్త వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి

### ఎస్సై కే. మాధవరావు



హనుమంతునిపాడు సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే తమకు తెలియజేయాలని హను మంతునిపాడు ఎస్సై కే. మాధవరావు అన్నారు. శనివారం మండలంలోని సీతా రామపురంలో ప్రజలకు పలు అంశములపై అవగాహన కలిపించారు. గ్రామాలలో చిన్న చిన్న విషయాలకు గొడవలకు వెళ్లకుండా సమస్యలు సామరస్యంగా పరిస్కారించుకోవాలని సూచించరు. అలాగే ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెలిమెంట్ దరించాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ ప్రజలతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఒరిస్సా లోని కటక్ లో ఇప్టా జాతీయ సమితి సమావేశాలు......

### హాజరైన తెలంగాణ ప్రజానాట్యమండలి నాయకులు, గాయకులు.....




రామగుండం సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : ఒరిస్సా లోని కటక్ లో ఈనెల 28, 29 తేదీల్లో అఖిలభారత ప్రజానాట్యమండలి ఇప్టా జాతీయ సమితి సమావేశాలు జరుగుతున్నాయని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి , ఇప్టా జాతీయ కౌన్సిల్ సభ్యులు కవ్వంపల్లి స్వామి తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఇట్టి సమావేశాల్లో దేశంలో ఉన్న శాంతి, సౌభ్రాతృత్వం, సమగ్రత, భిన్నత్వంలో ఏకత్వం, మతసామరస్యం తదితర అంశాల పైన చర్చించి ప్రగతిశీల భావాలను వ్యాప్తి చేయడానికి విశాల దృక్పథంతో సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించేందుకు నిర్ణయాలు చేపడతామని ఆయన అన్నారు. ముఖ్యంగా దేశంలో పెచ్చరిల్లిపోతున్న ఉగ్రవాదం, మతోన్మాదానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సాంస్కృతిక దళాలు నిర్మించి ప్రచారం చేయాలని తీర్మానాలు చేయబడతాయని ఆయన అన్నారు. ఇట్టి సమావేశాల్లో తెలంగాణ ప్రజానాట్యమండలి నాయకులు, ప్రజా గాయకుడు పల్లె నరసింహ, కే లక్ష్మీనారాయణ, కే శ్రీనివాస్, వి.కొండలరావు, కె ఉప్పలయ్య తదితరులు పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు.



## శ్రీ ప్రగతి పాఠశాలలో విద్యార్థులకు “ఆటవిడుపు”



రామడుగు,సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : రామడుగు మండల కేంద్రంలోని శ్రీ ప్రగతి పాఠశాలలో శనివారం రోజున విద్యార్థులకు ఆటవిడుపు, ఆహ్లాదం,వినోదం కొరకు శ్రీ ప్రగతి పాఠశాల ఆవరణలో మిమిక్రీ,మ్యాజిక్ షో, జెపి ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఎంతో ఆనందంగా రెండు గంటలపాటు ఈ కార్యక్రమాన్ని వీక్షించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. చక్కటి అవకాశం ఇచ్చినందుకు జె పీ ఈవెంట్స్ వారు మేనేజ్మెంట్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరుడా నీ త్యాగం మర్చిపోలేనిది!!.




పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : భగత్ సింగ్ కి నివాళులు అర్పించిన యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్.. దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన గొప్ప దేశ భక్తుడు భగత్ సింగ్ అని ఫౌండేషన్ కో - ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ అన్నారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా పటాన్ చెరులోని ఫౌండేషన్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర పోరాటాన్ని ముందుకు నడిపించడంలో ఆయన చేసిన త్యాగం చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో చందు,సంతోష్ ,ప్రెసిడెంట్ మధు మరియు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అడవి రావులపాడు గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత యోగ క్లాసులు : యోగా గురుజి గాడిపర్తి సీతారామారావు



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : అడవి రావులపాడు గ్రామంలో శు క్రవారం రోజు గ్రామ నాయకుల సహకారంతో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గద్దం నారాయణరావు వారి ఆధ్వర్యంలో యూనివర్సల్ యోగా సెంటర్ వారి సౌజన్యంతో యోగా గురుజి గాడిపర్తి సీతారామారావు ఉచిత యోగ క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ గురుజి గాడిపర్తి సీతారామారావు మాట్లాడుతూ ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండటం కోసం ప్రతిరోజు ఒక గంట యోగా గురువు సమక్షంలో యోగా చేయాలి అన్నారు. విద్యార్థుల లోని తీవ్రమైన ఒత్తిడి, అసహనాన్ని దూరం చేసి పరీక్షలలో మంచి మార్కులు సాధించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఎంపీపీ. ఆకుల హనుమంతురావు ( రంగ ) మాట్లాడుతూ యోగా వలన మానసికంగా, శారీరకంగా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని విద్యార్థులంతా చాలా చక్కగా యోగా నేర్చుకున్నారని , ఉచిత యోగ క్లాసులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ఎంపీపీ. ఆ కుల హనుమంతురావు (రంగ), కూటమి నాయకులు రోశయ్య , గోపి, ప్రధానోపాధ్యాయులు గద్దం నారాయణ, ఉపాధ్యాయులు బెనర్జీ , ఇతర ఉపాధ్యాయునిలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకై చొరవ చూపండి....

### సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలకు, ఎంపీలకు ఏఐటీయూసీ లేఖ.....



రామగుండం సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచేందుకు, లాభాల వాటాను ఇప్పించేందుకు,ఇతర సమస్యల పరిష్కారానికి సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు చొరవ చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు శనిగల శ్రీనివాస్, కోట వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ తరపున ఆయనకు లేఖ రాశారు. సింగరేణి సంస్థ లాభాలు గడించడంలో అభివృద్ధిని సాధించడంలో కాంట్రాక్టు కార్మికుల పాత్ర ఉన్నదని, కాంట్రాక్టు కార్మికుల యొక్క రక్తాన్నిసింగరేణి యాజమాన్యం లాభాల రూపంలో జేబులో వేసుకుంటుందని, సంస్థ అభివృద్ధికి లాభాలకు మూలమైన కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచడంలో సమస్యలు పరిష్కరించ డంలో 2022 సెప్టెంబర్లో జరిగిన ఒప్పం దాన్ని అమలు చేయడంలో సింగరేణి యాజ మాన్యం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని వారు లేఖలో పేర్కొన్నారు. కోల్ ఇండియాలో రోజుకు రూ.1242/- చెల్లిస్తుండగా సింగరేణిలో మాత్రం కేవలం రూ.522/- మాత్రమే చెల్లిను న్నారని, దీని ఫలితంగా ప్రతి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడు రోజుకు రూ.720/-, నెలకు రూ.18720/-నష్టపోతున్నాడని వారు లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే లాభాల బోనస్ అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు ప్రకటింప చేయాలని, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచేందుకు, ఇతర సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి సింగరేణి ప్రాంత ప్రజా ప్రతినిధులను ఈ లేఖలో కోరారు.

## వీరభద్రారం గ్రామంలో మన ఇల్లు మన గౌరవం గ్రామసభ



టీ నర్సాపురం సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం వెలగపాడు గ్రామపంచాయతీ వీరభద్రవరం గ్రామంలో మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమం జరిగింది. ఎన్డీఏ కూటమి నాయకత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాలతో ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని జరిపించడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు పారిశుధ్య సమస్యలు మంచినీటి సమస్యలు పరిష్కార దిశగా ఈ కార్యక్రమం చేయడం జరిగింది గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్నటువంటి గృహ నిర్మాణాల సంబంధించినటువంటి బిల్లులు మంజూరు చేయాలని గ్రామస్తులు వివరించారు. సాకాలంలో ఆగిపోయినటువంటి బిల్లులు మరల తిరిగి పూర్తి చేయవలసిందిగా లబ్ధిదారులకు తెలియపరిచారు. గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలు మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమం గ్రామ గ్రామాన రాష్ట్రంలో ఒకేరోజు నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు కూటమి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సేలం వెంకటేశ్వరరావు, సర్పంచ్ జలపాలు, సెక్రటరీ, కుటమి నాయకులు గ్రామస్తులు సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ సమావేశాల్లో గీతాలాలపించిన ఆరేటి




పొన్నూరు సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఐ పి టి ఏ) జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఒడిషా రాష్ట్రం కటక్ లో ఈనెల 28, 29 తేదీలలో జరుగుతున్నాయి. జాతీయ సమావేశాలలో గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన ఏఐటియుసి నాయకులు ,జాతీయ కౌన్సిల్ సభ్యుడు అరేటి రామారావు పలువురు సభ్యులు పాల్గొన్నారు. సందర్భంగా ఆరేటి రామారావు పలు గీతాలు ఆలపించి పలువురి ప్రశంసలు పొందారు.

# పార్లమెంట్ ఎన్నికల ఎఫెక్ట్.. తగ్గిన పెట్టుబడుల వ్యయం

**తొలి త్రైమాసికంలో భారీగా కుదింపు**

**ఏపీలో 88.7 శాతం, తెలంగాణలో 40.4 శాతం కోత**

**కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్ట్ వెల్లడి**

**సార్వత్రిక ఎన్నికలే కారణం**

రాష్ట్రాల ఆర్థిక వృద్ధికి ప్రాణం పోసే మూలధన వ్యయంపై పార్లమెంట్ ఎన్నికలు తీవ్ర ప్రభావం చూపించాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని గణనీయంగా తగ్గించాయి. గత తొలి త్రైమాసికంతో పోలిస్తే ఏపీ 88.7 శాతం, తెలంగాణ 40.4 శాతం పెట్టుబడి వ్యయాన్ని కుదించాయి. పెద్దమొత్తంలో రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ) కలిగిన 15 రాష్ట్రాలకుగాను 10 రాష్ట్రాలు తొలి త్రైమాసికంలో పెట్టుబడుల ఖర్చులకు పెద్దమొత్తంలో కోతలు పెట్టాయి. పార్లమెంట్ ఎన్నికల కారణంగా పెట్టుబడుల వ్యయాన్ని ఆయా రాష్ట్రాలు భారీగా తగ్గించినట్టు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన డాటా విశ్లేషణలో వెల్లడైంది.

**తెలుగు రాష్ట్రాల్లో తగ్గిన పెట్టుబడి వ్యయం**

ఆంధ్రప్రదేశ్‌లో 2023 జూన్ నాటికి పెట్టుబడుల ఖర్చు రూ.12,495 కోట్ల నుంచి 2024 జూన్ నాటికి రూ.1,417 కోట్లకు.. అంటే 88 శాతం తగ్గింది. తెలంగాణలో 2023 జూన్ నాటికి రూ.9,817 కోట్ల నుంచి 2024 జూన్ నాటికి రూ. 5,854 కోట్లకు.. అంటే 40 శాతం తగ్గుదల నమోదైంది. గుజరాత్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో కూడా పెట్టుబడుల ఖర్చులో గణనీయమైన తగ్గుదల కనిపించింది. 2024 మొదటి త్రైమాసికం నాటికి రాష్ట్రాల పెట్టుబడుల ఖర్చు బడ్జెట్ నిష్పత్తి.. 5 శాతం నుంచి 20 శాతం మధ్యనే ఉన్నది.ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు బడ్జెట్‌లో కేటాయించిన నిష్పత్తుల కంటే పెట్టుబడుల ఖర్చులో తకువ శాతం నమోదు చేశాయి. మొదటి త్రైమాసికంలో 27 రాష్ట్రాల మొత్తం మూలధన వ్యయం గత సంవత్సరం కంటే గణనీయంగా తగ్గింది. జూలై నెలలో మాత్రం 6.8 శాతం పెరుగుదల నమోదైంది. 2019 ఎన్నికల సమయంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో రాష్ట్రాల మూలధన వ్యయం 6.5 శాతం తగ్గింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో తన మూలధన వ్యయంలో 35 శాతం కోత విధించింది.

**ఇది రాష్ట్రాల అభివృద్ధికి ఆటంకమే**



రాష్ట్రాల్లో పెట్టుబడుల వ్యయం తగ్గుదలకు ప్రధాన కారణం సార్వత్రిక ఎన్నికలు అని ఆర్థిక నిపుణుడు సుజన్ హజ్రా అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితి రాష్ట్రాల అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల సమయంలో కూడా ఇలాంటి ధోరణి కనిపించిందని తెలిపారు. రాష్ట్రాల మూలధన వ్యయంలో తగ్గుదల రాష్ట్రాల అభివృద్ధిని పెద్ద ఎత్తున దెబ్బతీస్తుందని, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు సృష్టి, ఆర్థిక వృద్ధి వంటి అంశాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.

# ఇండ్ల అమ్మకాలు ధమాల్! హైదరాబాద్‌లో 42 శాతం సేల్స్ డౌన్

**ఈ జూలై-సెప్టెంబర్‌పై ప్రాప్‌ఈక్విటీ అంచనా**

గతమెంతో ఘనం అన్నట్టుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం తయారైందా? అంటే అవుననే సమాధానమే వస్తున్నదిప్పుడు. ప్రముఖ రియల్ ఎస్టేట్ డాటా అనలిటిక్ సంస్థ ప్రాప్‌ఈక్విటీ శుక్రవారం విడుదల చేసిన అంచనాలను చూస్తే ఇదే అర్థమవుతున్నది మరి. దేశంలోని 9 ప్రధాన నగరాల్లో ప్రస్తుత జూలై-సెప్టెంబర్ త్రైమాసికం ఇండ్ల అమ్మకాలపై ప్రాప్‌ఈక్విటీ ఓ రిపోర్టును విడుదల చేసింది.దీని ప్రకారం 42 శాతం క్షీణతతో హైదరాబాద్ నగరం ముందుండటం గమనార్హం. ఆ తర్వాత బెంగళూరు (26 శాతం), కోల్‌కతా (23 శాతం), పుణె (19 శాతం), చెన్నై (18 శాతం), ముంబై (17 శాతం), థానె (10 శాతం) ఉన్నాయి. ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో 22 శాతం, నవీ ముంబైలో 4 శాతం చొప్పున పెరిగే వీలున్నట్టు పేర్కొన్నది. కాగా, మొత్తం ఈ 9 నగరాల్లో ఈ జూలై-సెప్టెంబర్‌లో ఇండ్ల విక్రయాలు 1,04,393 యూనిట్లుగా ఉండొచ్చన్నది. నిరుడు ఇదే వ్యవధిలో 1,26,848 యూనిట్ల అమ్మకాలు జరిగినట్టు పేర్కొన్నది. దీంతో 18 శాతం పతనానికి అవకాశాలున్నట్టు ప్రాప్‌ఈక్విటీ తెలిపింది.

**12వేల యూనిట్లకే పరిమితం**

హైదరాబాద్‌లో ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఇండ్ల అమ్మకాలు 12,082 యూనిట్లుగా ఉండొచ్చని ప్రాప్‌ఈక్విటీ చెప్తున్నది. గత ఏడాది ఇదే వ్యవధిలో 20,658 యూనిట్ల విక్రయాలు జరిగాయన్నది. దీంతో తాజా సర్వేలో అన్ని నగరాల కంటే హైదరాబాద్‌లోనే అత్యంత క్షీణత నమోదవుతున్నది. గత ఏడాదిదాకా దేశంలోనే అత్యంత ఎక్కువగా ఇండ్ల అమ్మకాలు ఇక్కడ జరిగిన విషయం తెలిసిందే. ముంబై, బెంగళూరు వంటి నగరాలనూ దాటుకొని గడిచిన పదేండ్లలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం దూసుకుపోయింది. కానీ ఇప్పుడు సీన్ రివర్సైంది.



**హైడ్రా ఎఫెక్ట్!**

తాజా గణాంకాలను చూస్తే.. హైదరాబాద్‌లో ఇండ్ల అమ్మకాల తగ్గుదలకు 'హైడ్రా' భయాలే కారణమన్న అభిప్రాయాలు గట్టిగా వినిపిస్తున్నాయి. కొందరు అక్రమార్కులు చేసిన పనికి మొత్తం నిర్మాణ రంగమే మందగమనంలోకి వెళ్లిపోయిందని రియల్టర్లు, అనుబంధ రంగాల వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ లే-అవుట్లతో అమాయక జనాలు ఆగమైపోయారని, కొత్తగా కొనేందుకూ ఎవరూ ఆసక్తి చూపడం లేదని అంటున్నారు.చెరువుల చుట్టుపక్కల్లోనైతే చాలా దూరం వరకు అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు, ఇండిపెండెంట్ హౌజ్‌లు, ఓపెన్ ప్లాట్ల జోలికి ఎవరూ వెళ్లడం లేదని, పెట్టిన పెట్టుబడులు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదన చెందుతున్నారు. పరిస్థితులు ఇలాగే సాగితే నిర్మాణ రంగం.. మళ్లీ కరోనా సంక్షోభం నాటి పరిస్థితుల్ని చూడకతప్పదన్న ఆందోళనల్నీ కనబరుస్తున్నారు. నిజానికి దసరా, దీపావళి పండుగల సమయాల్లో హౌజింగ్ సేల్స్ ఊపందుకుంటాయి. కానీ నగరంలో ఆ సంకేతాలేవీ కనిపించట్లేదిప్పుడు.

# మారుతి వ్యాగన్‌ఆర్ వాల్ట్జ్ లిమిటెడ్ ఎడిషన్ లాంచింగ్ రూ.5.65 లక్షల నుంచి షురూ



ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి తన వ్యాగన్ ఆర్ వాల్ట్జ్ లిమిటెడ్ ఎడిషన్ కారును భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.5.65 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. వ్యాగన్‌ఆర్ కారు ఎల్ఎక్స్ఐ, వీఎక్స్ఐ, జడ్ఎక్స్ఐ వేరియంట్లలో పెట్రోల్, సీఎన్జీ ఆప్షన్లలో లభిస్తుంది. ప్రస్తుతం దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న మారుతి సుజుకి కార్లలో వ్యాగన్‌ఆర్ ఒకటి. 1999లో ఆవిష్కరించినప్పటి నుంచి 32.50 లక్షల యూనిట్ల వ్యాగన్‌ఆర్ కార్లు అమ్ముడు పోయాయి. మిడ్ సైజ్ హ్యాచ్ బ్యాక్ సెగ్మెంట్ కార్ల విక్రయాల్లో వ్యాగన్‌ఆర్ కార్లది 64 శాతం వాటా.మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ ఎక్స్‌టీరియర్‌గా ఫాగ్ ల్యాంప్స్, వీల్ ఆర్క్ క్లాడింగ్, బంపర్ ప్రొటెక్టర్స్, సైడ్ స్కర్ట్స్, బాడీ సైడ్ మౌల్డింగ్, ఫ్రంట్ క్రోమ్ గ్రిల్లె తదితర ఫీచర్లు ఉంటాయి. ఇంటీరియర్‌గా స్టైలింగ్ కిట్, డిజైనర్ ఫ్లోర్ మ్యాట్స్ ఉన్నాయి. అదనంగా టచ్ స్క్రీన్ మ్యూజిక్ సిస్టమ్, సెక్యూరిటీ సిస్టమ్, రివర్స్ పార్కింగ్ కెమెరా కూడా జత చేశారు. సేఫ్టీ కోసం డ్యుయల్ ఎయిర్ బ్యాగ్స్, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఏబీఎస్) విత్ ఎలక్ట్రానిక్ బ్రేక్ ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ (ఈబీడీ), ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), హిల్ హోల్డ్ తోపాటు 12కి పైగా సేఫ్టీ ఫీచర్లు ఉంటాయి.మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ లిమిటెడ్ ఎడిషన్ కారు టూ కే సిరీస్ ఇంజిన్ ఆప్షన్లలో లభిస్తుంది. 1.0 లీటర్ల పెట్రోల్, 1.2 లీటర్ల పెట్రోల్ %-% డ్యుయల్ జెట్, డ్యుయల్ వీవీటీ విత్ ఐడిల్ స్టార్ట్ స్టాప్ (ఐఎస్ఎస్) టెక్నాలజీస్ ఫీచర్లతో కూడిన ఇంజిన్లు ఉంటాయి. రెండు ఇంజిన్లు మాన్యువల్ ట్రాన్స్ మిషన్, ఆటోమేటిక్ ట్రాన్స్ మిసన్ ఆప్షన్లతో వస్తున్నాయి. 1.0 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ విత్ సీఎన్జీ ఆప్షన్ కలిగి ఉంటుంది. వ్యాగన్‌ఆర్ వాల్ట్జ్ పెట్రోల్ వేరియంట్ లీటర్ పెట్రోల్ మీద 25.19 కి.మీ మైలేజీ ఇస్తుంది. వ్యాగన్‌ఆర్ వాల్ట్జ్ సీఎన్జీ వేరియంట్ కిలో సీఎన్జీపై 33.48 కి.మీ మైలేజీ అందిస్తుంది. 2012 నాటికి వ్యాగన్‌ఆర్ 10 లక్షలు, 2017 నాటికి 20 లక్షలు, 2023 నాటికి 30 లక్షల కార్లు అమ్ముడు పోయాయి. గత ఆర్థిక సంవత్సరంలో మిడ్ హ్యాచ్ బ్యాక్ కార్ల విక్రయాల్లో 61 శాతం వాటా గల వ్యాగన్ ఆర్.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 64 శాతానికి పెరుగనున్నది.

# అక్టోబర్ 3 నుంచి ఎంజీ విండ్సార్ ఈవీ బుకింగ్స్ రూ.13.50 లక్షల నుంచి షురూ

జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా భారత్ మార్కెట్లో తన పూర్తి స్థాయి ఎలక్ట్రిక్ కారు విండ్సార్ ఈవీ కారును ఆవిష్కరించింది. తాజాగా శనివారం వేరియంట్ల వారీగా ధరలు ప్రకటించింది. ఎంట్రీ లెవల్ ట్రిమ్ ధర రూ.13.50 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమైంది. జడ్ఎస్ ఈవీ, కామెట్ ఈవీ తర్వాత భారత్ మార్కెట్లోకి వస్తున్న ఈవీ కారు.. విండ్సార్ ఈవీ. మూడు వేరియంట్లలో విండ్సార్ ఈవీ కారు వస్తోంది ఎక్సైట్ వేరియంట్ రూ.13.50 లక్షలు, ఎక్స్‌క్లూజివ్ వేరియంట్ రూ.14.50 లక్షలు, ఎసెన్స్ వేరియంట్ రూ.15.50 లక్షలు పలుకుతుంది. ఆకర్షణీయ ప్యాకేజీ, ధరలతో విండ్సార్ ఈవీ కారును అప్ గ్రేడ్ చేస్తారు. ఎలక్ట్రిక్ కార్ల వైపు మళ్లే కస్టమర్లకు మరిన్ని ఇన్సెంటివ్ లు ఇస్తామని జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సతిందర్ సింగ్ బాజ్వా తెలిపారు. గ్రీన్ ఫ్యూచర్ దిశగా పరివర్తనకు అవకాశం కల్పిస్తామన్నారు.ఎంజీ విండ్సార్ ఈవీ కారు పర్మినెంట్ సింక్రోనియస్ మటార్ విత్ 38కిలోవాట్ల లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (ఎల్ఎఫ్పీ) బ్యాటరీతో వస్తోంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 136 పీఎస్ విద్యుత్, 200 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. సింగిల్ చార్జింగ్ చేస్తే 332 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఎకోం, ఎకో, నార్మల్, స్పోర్ట్ డ్రైవింగ్ మోడ్‌ల్లో లభిస్తుంది.ఎయిరో గ్లైడ్ డిజైన్ తోపాటు ఎంజీ విండ్సార్ ఈవీ ఫ్యూచరిస్టిక్ లుక్ కలిగి ఉంటుంది. ఇల్యూమినేటెడ్ ఫ్రంట్ లోగో, ఎల్ఈడీ లైట్స్, ఫ్లష్ దోర్ హ్యాండిల్స్, 18-అంగుళాల అల్లాయ్ వీల్స్, ఎయిర్ లాంజ్ సీట్స్, ఫ్రంట్ వెంటిలేటెడ్ సీట్స్, 15.6 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, పీఎం 2.5 ఫిల్టర్, పవర్డ్ టెయిల్ గేట్, పనోరమిక్ సన్ రూఫ్, 135 డిగ్రీల రీక్లైన్ యాంగిల్ తోపాటు రేర్ సీట్లు 60:40 నిష్పత్తిలో ఉంటాయి.80కి పైగా కనెక్టెడ్ ఫీచర్లతో విండ్సార్ ఈవీ కారుకు జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా.. ఐస్మార్ట్ కనెక్టివిటీ టెక్నాలజీ అందజేస్తుంది. 36కి పైగా స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్లతో ఆపరేషన్ల కోసం డిజిటల్ బ్లూటూత్ కీ కలిగి ఉంటుంది. ఎంజీ-జియో ఇన్నోవేటివ్ కనెక్టివిటీ ప్లాట్ ఫామ్ (ఎంజీ-జియో ఐసీపీ) కల తొలి జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోడల్ కారు విండ్సార్ ఈవీ.ఎంజీ విండ్సార్ ఈవీ కార్ల బుకింగ్స్ అక్టోబర్ మూడో తేదీ నుంచి ప్రారంభం అవుతాయి. బ్యాటరీ యాజ్ ఏ సర్వీస్ (బాస్) ఇనిషియేటివ్ కింద దీని ధర రూ.9.99 లక్షలు ం రూ.3.5 ఫర్ కిలోమీటర్ బ్యాటరీ రెంటల్ ఉంటాయి. బ్యాటరీ మీద లైఫ్ టైం వారంటీతో వస్తున్న తొలి ఈవీ కారు విండ్సార్ ఈవీ. ఎంజీ యాప్ తో ఈ-హెచ్‌యూబీ ద్వారా విండ్సార్ ఈవీ కారును ఏడాది పాటు పబ్లిక్ చార్జింగ్ స్టేషన్ల వద్ద ఉచితంగా చార్జింగ్ చేసుకోవచ్చు. మూడేండ్ల తర్వాత లేదా 45 వేల కి.మీ దూరం ప్రయాణించిన తర్వాత విండ్సార్ ఈవీ విలువలో 60 శాతం తిరిగి కస్టమర్లు పొందొచ్చు.



# ఎఫ్‌డీఐలో భారీ వృద్ధి




విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకట్టుకోవడంలో భారత్ దూసుకుపోతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లో ఎఫ్‌డీఐలు 23.6 శాతం ఎగబాకి 27.7 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని రిజర్వు బ్యాంక్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.క్రితం ఏడాది ఇదే సమయంలో భారత్‌లోకి 22.4 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వచ్చాయి. దీంట్లో నికర ఎఫ్‌డీఐలు 3.8 బిలియన్ డాలర్ల నుంచి 5.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని తన బుల్‌టెన్‌లో పేర్కొంది. సింగపూర్, మారిషస్, నెదర్లాండ్స్‌తోపాటు అమెరికా, బెల్జి యం, జపాన్ దేశాల నుంచి అత్యధిక ఎఫ్‌డీఐలు వచ్చాయని పేర్కొంది.

# తగ్గిన కోమెట్ ధర

జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా.. కోమెట్ ధరను భారీగా తగ్గించింది. బ్యాటరీ యాస్ ఏ సర్వీసు కింద కొనుగోలు చేసిన వారికి ఈ మాడల్ ధరను రూ.2 లక్షల వరకు కోత పెట్టింది.దీంతో కోమెట్ ఈవీ ధర రూ.4.99 లక్షలకు తగ్గనున్నది. ఎక్స్‌షోరూం ధర రూ.6.99 లక్షలు. ఈ నూతన ధరలతో కిలోమీటరుకు అయ్యే ఖర్చు రూ.2.5కి తగ్గనున్నదని పేర్కొంది. సింగిల్ చార్జింగ్‌తో ఈ కారు 230 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.

## సింగరేణి ప్రభావిత గ్రామాలలో నిరుపేద యువతకు సింగరేణి ఇచ్చే వీటీసీని సైతం వదలని అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు.....

**-అటు మంథని ప్రాంతంలో ఇటు రామగుండం నియోజకవర్గంలో అవినీతిని బాటగా ప్రదర్శిస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు....**

**-పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్....**



రామగుండం సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : సింగరేణి ప్రభావిత గ్రామాలలో నిరుద్యోగ యువతకు ఉచితంగా వీటిసి ట్రైనింగ్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న సింగరేణి యాజమాన్యం అధికార పార్టీ నాయకుల చేతివాటం అవినీతి తో పేద యువతను దళారులు దోసుకుంటున్న పట్టించుకోని సింగరేణి అధికారులు, అసలే నిరుద్యోగం సింగరేణిలో కాంట్రాక్ట్ బేసిస్ ఉద్యోగం ఏది చేయాలన్నా వీటీసి అవసరం దానికి సింగరేణి ప్రభావిత గ్రామాలలో ఉచితంగా విటిసి ఇస్తున్నామని సింగరేణి అధికారులు చెప్పుకుంటున్నప్పటికీ, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు దళారులు పేద యువతను ఆసరాగా చేసుకొని అనేక అవినీతికి పాల్పడుతున్నారు. దీనిపై సింగరేణి అధికారులు కఠినంగా వ్యవహరించి పేద యువతకు న్యాయం చేయాలని, భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం దీనిని ఇదేవిధంగా నిర్లక్ష్యం చేస్తే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువతను అందరిని క్రోడీకరించి, యువతకు న్యాయం జరిగేలా సింగరేణి ఆర్జీ వన్ కావచ్చు, ఆర్జి టు, ఆర్జీటి 3 జీఎం ఆఫీస్ లను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని, ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం.. అదేవిధంగా స్థానిక యువతకు అవకాశాల పేరిట అధికార పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడుతూ, అవినీతికి పాల్పడుతూ గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా యువతను దోచుకోవడానికి స్థానికులకు ఉద్యోగాలని పోరాటాలు చేస్తున్నారు. దాన్ని సింగరేణి అధికారులు ఎక్కడికి అక్కడ అవినీతి జరగకుండా నిర్మూలించాల్సిన బాధ్యత సింగరేణి అధికారులపై, సంబంధిత కంపెనీలపై కంపెనీలో ప్రధాన పాత్ర పోషిస్తున్నటువంటి అధికారులు అందరూ ఏ నాయకుడైన, ఏ పార్టీ నాయకుడైన డబ్బులు తో ఉద్యోగం పెట్టిస్తానంటే వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ హెచ్చరించారు.

## నూతన డిసిసిబిడైరెక్టర్ కిషన్ నాయక్ ని సన్మానించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లాకు నూతనంగా నియామికులైన డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్‌లి గారిని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ తన చాంబర్లో శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ శివరెడ్డిపేట పిఎసిఎస్ చైర్మన్ గా కిషన్ నాయక్ రైతుల పట్ల చేసిన సేవలు అమోఘమని, ఎంతోమంది అర్హులైన రైతులకు రుణాలు ఇప్పించి రైతుల ఎదుగుదలకు సహకరించారని అన్నారు. అలాగే కిషన్ నాయక్ చైర్మన్ గా ఉన్న సమయంలోనే వికారాబాద్ పట్టణంలో పి ఎస్ సి ఎస్ బిల్డింగ్ నిర్మించి.. అద్దెల రూపంలో పిఎసిఎస్ కు అదనపు ఆదాయం వచ్చేలా చేయగలిగారని అన్నారు. డి సి సి బి డైరెక్టర్ పోస్టుకు కూడా అంతకంటే ఎక్కువ న్యాయం చేయగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, నాయకులు మాలే లక్ష్మణ్ గుప్తా, సామ ప్రభాకర్ రెడ్డి, జగన్, దీపు, రాకేష్, సందీప్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోలవరం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రేసులో జనసేన మండల అధ్యక్షులు అడప నాగరాజు



టి నరసాపురం సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టి. నరసాపురం మండలం జనసేన మండల అధ్యక్షులు అడప నాగరాజు. చైర్మన్ పదవి గతంలో ఎంత మంది చేసినా టి నరసాపురం మండలంలో చైర్మన్ పదవి ఎవరిని వరించలేదు. నియోజకవర్గంలో కూటమిలో భాగంగా జనసేన పార్టీ గెలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ పదవి జనసేన నాయకులు వరించనుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించిన దగ్గర నుండి పార్టీ గతంలో ఓటమిపాలైన పార్టీ అభిమానులకు అండగా ఉంటూ ముఖ్యంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు అత్యంత సన్నిహితుడుగా ఉంటూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ యువతని ఎంతో ప్రోత్సహిస్తూ ఉన్నటువంటి వ్యక్తి అడప నాగరాజుకి చైర్మన్ పదవి దక్కాలని టీ. నర్సాపురం మండలం నాయకులు కార్యకర్తలు చిర్రి బాలరాజు అభిమానులు పవన్ కళ్యాణ్ అభిమానులు కోరుకుంటున్నారు. మండలంలోని టిడిపి లో రెండు వర్గాలుగా ఉన్న కొందరి నాయకులు చైర్మన్ పదవి టీ. నర్సాపురం మండలానికి ఇవ్వాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసినట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాబట్టి చైర్మన్ పదవి మండల అధ్యక్షులు అడప నాగరాజు కి ఇస్తే మండల అధ్యక్షులు కష్టానికి అరుదైన గౌరవం దక్కుతుందని మండల నాయకులు జనసేన నాయకులు యువత ఆశిస్తున్నారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గెలుపుకు ప్రధాన పాత్ర పోషించిన టి.నరసాపురం మండలం దాదాపు 2500 మెజార్టీ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే గెలుపుకు ప్రధాన పాత్ర పోషించిన మండలం టీ. నర్సాపురం మండలం జనసేన ఖాతాలోకి చైర్మన్ పదవి రావాలని ఆశిస్తున్న మండల నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు చిర్రి బాలరాజు అభిమానులు కూటమి నాయకులు



## విద్యార్థులకు డ్రగ్స్ , ట్రాఫిక్ పై అవగాహన.




నిజామాబాద్ సెప్టెంబర్ 28 (జనం రిపోర్టర్) : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం కళాబృందం బృందం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్, ట్రాఫిక్ అంశాలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు లైసెన్స్ ఉంటే తప్ప వాహనాలు నడప రాదని అన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే ప్రభుత్వం జరిమానా తో పాటు జైలు శిక్ష విధిస్తుందని అలాంటి శిక్షకు విద్యార్థులు బలికావద్దని కోరారు.వాహనాలు నడిపే విద్యార్థులు తప్పక ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణసీఐ వెంకటనారాయణ, కళాబృందం సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓయో చేతికి అమెరికా హొటళ్లు

**ఒప్పందం విలువ రూ.4,300 కోట్లు**



దేశీయ ఆతిథ్య సేవల సంస్థ ఆయోఅగ్రరాజ్యం అమెరికాలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సిద్ధమైంది. అమెరికాలోని బడ్జెట్ హోటల్ చెయిన్ మోటల్ 6, స్టూడియో 6 బ్రాండ్ హోటళ్లను నడుపుతున్న జీ6 హాస్పిటాల్టీని కొనుగోలు చేయబోతున్నది. జీ6లో పెట్టుబడులు పెట్టిన బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ నుంచి 525 మిలియన్ డాలర్ల(రూ.4,300 కోట్లకు పైమాటే)కు కొనుగోలు చేయబోతున్నట్లు ఓయో మాతృ సంస్థ ఓర్వల్ స్టేస్ ప్రకటించింది.పూర్తిస్థాయిలో నగదు రూపంలో జరగనున్న ఈ ఒప్పందం ఈ ఏడాది నాలుగో త్రైమాసికం నాటికి పూర్తికాగలదనే విశ్వాసాన్ని ఓయో వ్యక్తం చేసింది. మోటల్ 6 గడిచిన ఏడాదికాలంలో 1.7 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. 2019లో అమెరికాలో అడుగుపెట్టిన ఓయో..35 స్టేట్స్‌లో 320 హోటళ్లలో ఆతిథ్య సేవలు అందిస్తున్నది. కేవలం 2023లో 100 హోటళ్లను తన పరిధిలోకి తీసుకొచ్చిన సంస్థ..2024లోనే ఇదే పంథాను కొనసాగిస్తూ 250 హోటళ్లలో తన సేవలు అందిస్తున్నది.ఈ సందర్భంగా ఓయో ఇంటర్నేషనల్ సీఈవో గౌతమ్ స్వరూప్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో ఓ స్టార్టప్ కంపెనీ తన ఉనికి చాటుకోవడంతో ఈ కొనుగోలు కీలక మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. మోటల్ 6కు అమెరికాలో మంచి గుర్తింపువున్నదన్న ఆయన..ఓయోకున్న అనుభవంతో మరింత వృద్ధి సాధిస్తామన్న ధీమను వ్యక్తంచేశారు. ఈ కొనుగోలు సంస్థను వేరే సంస్థగా కొనసాగిస్తామన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P). Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com